# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 29, జనవరి 2023 16 పేజీలు




## డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి**



2లో...

**పెన్‌పహాడ్, జనవరి 28, ప్రభాతవార్త:** వానాకాలం సాగు చేసిన పత్తి, వరి పంటల తరువాత యాసంగిలో ఆకుకూరలు, కూరగాయల వంటి డిమాండ్ ఉన్న ఇతర పంటల సాగుచేసుకోవాలని రైతులకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి సూచించారు. పంట మార్పిడి సాగువల్ల భూమిలో సారం కూడా పెరుగుతుందని తెలిపారు. శనివారం సూర్యాపేట నియోజకవర్గంలోని పలు శుభకార్యాలకు హాజరై మంత్రి పెన్‌పహాడ్ మండల అనాజీపురం అనంతారం మధ్య కారు దిగి రైతులతో మాట్లాడారు.

## ఫ్లోరోసిస్ ఉద్యమ కెరటం

# అస్తమయం







2 లో..

### ప్రమాదవశాత్తు అంశాల స్వామి మృతి

**మర్రిగూడ, జనవరి 28 ప్రభాతవార్త :** ఫ్లోరోసిస్ ఉద్యమ కెరటం అంశాలస్వామి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన మర్రిగూడ మండల పరిధిలోని శివన్నగూడ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఓ స్వచ్ఛంద సంస్థ విరాళంగా అందజేసిన ఎలక్ట్రానిక్ ట్రై సైకిల్ డ్రైవింగ్ నేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ట్రైసైకిల్ శుక్రవారం సాయంత్రం అదుపు తప్పి కిందపడి పోవడంతో గాయాలపాలవడంతో అంశాలస్వామి(37) మృతి చెందాడు.



## వైభవంగా రామలింగేశ్వరుని..

# బ్రహ్మోత్సవాలు

**జనంతో కిక్కిరిసిపోతున్న చెర్వుగట్టు**

**కళ్యాణానికి కదలి వస్తున్న అశేష భక్తజన సందోహం**





**నార్కట్‌పల్లి , జనవరి 28 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా , అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి.నేటి నుండి ఫిబ్రవరి 2 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది.తెలంగాణ విద్యుత్ శాఖామాత్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిలు ఉత్సవ ప్రారంభ పూజలలో పాల్గొన్నారు. నేడు తలంబ్రాలు, నేటి రాత్రి (తెల్లవారితే ఆదివారం 4గంటలకు ) స్వామి అమ్మవార్ల

2లో...

## దశాబ్ద కాలంగా వెయ్యి రూపాయలే గౌరవ వేతనం

**బకాయిపడ్డ బిల్లుల చెల్లింపునకు డిమాండ్**

**సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలి**



2లో...

**నడిగూడెం, ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వారి సంఖ్యను పెంచడం, పౌష్టికాహార లోపాన్ని తగ్గించాలనే మంచి ఉద్దేశ్యంతో పథకాన్ని కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. తెలంగాణ రాష్ట్రంలో భోజన పథక ఏజెన్సీలు అమలు చేయడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏజెన్సీలకు చెల్లించే వేతనాలు పెంచడం లేదు. కొన్నిసార్లు నెలవారీగా చెల్లించడం లేదు. పెంచిన మెను అమలు చేయడం లేదు. వేతనాలు పెంచుతామని ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం తదితర సమస్యలు ఏజెన్సీలను వెంటాడుతున్నాయి.



2లో..

## మన ఊరు మన బడి పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్**

**మోతె, జనవరి 28, ప్రభాతవార్త:** మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కూడలి,







## సంక్షేమ పథకాలపై..

# ఆశలు

**దళిత బంధుపై బోలెడు ఆశలు**

**సబ్సిడీ గొర్రెల పథకంపై గొల్ల కురుమల ఆసక్తి**

**కెసిఆర్ ఇళ్ల కొరకు ఎదురుచూపులు**

**అమలుపై స్పష్టత ఇవ్వని తెలంగాణ ప్రభుత్వం**

2లో..

**శాలిగౌరారం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రజలను ఊరిస్తున్నాయి. ఈ సంక్షేమ పథకాల అమలు ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తుంది. దీంతో వాటి అమలుపై ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. మరొక వైపు ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుతుండడంతో ఆయా సంక్షేమ పథకాల అమలు ఎప్పుడు అనేది చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో వేల సంఖ్యలో లబ్దిదారులు దళిత బంధు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకాలపై ఆశలు పెట్టుకున్నారు. ఈ మూడు సంక్షేమ పథకాలు రేపు, మాపు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటనలు అమలు చేయడం తప్ప ఆచరణలో ఎక్కడా ఆయా పథకాలు అమలు జరగడం లేదు.

## ఫ్లోరోసిస్ ఉద్యమ కెరటం అస్తమయం

**(మొదటి పేజీ తరువాయి..)**

నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడ మండల పరిధిలోని శివన్నగూడెం గ్రామానికి చెందిన అంశాల స్వామి శనివారం మరణించాడు. అంశాలస్వామి పుట్టుకతోనే ఫ్లోరోసిస్ వ్యాధి బారిన పడి వికలాంగుడిగా జన్మించాడు. ఫ్లోరోసిస్ విముక్తి కోసం ఆయన జలసాధన సమితి అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణతో మొదట్లో కలిసి పోరాటం చేశాడు. అనంతరం ఫ్లోరోసిస్ విముక్తి సమితి అధ్యక్షుడు కంచుకట్ల సుభాష్ ఆధ్వర్యంలో 10-12 పర్యాయాలు ఢిల్లీకి వెళ్లి ప్రధాన మంత్రి, పలువురు కేంద్ర మంత్రులను కలిసి సమస్య పరిష్కారానికి ఎంతగానో పోరాడారన్నారు. ఏది ఏమైనప్పటికి కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కెసిఆర్‌తోనే చర్లగూడ ప్రాజెక్టు నిర్మాణం, ఇంటింటికి మిషన్ భగీరథ నీరు అందించడానికి అంశాలస్వామి పోరాటమే ప్రధాన కారణమని పలువురు సంతాప సభలో వెల్లడించారు. ఇటీవల రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారకరామారావు మునుగోడుకు విచ్చేసిన సందర్భంగా అంశాలస్వామి ఇంటికి వెళ్లి ఆయనతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పేదరికంలో మగ్గుతున్న ఆయనకు మంత్రి కెటిఆర్ పక్కా ఇళ్లు మంజూరు చేసి నిర్మించారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ రక్కసికి బలైన అంశాల స్వామి అనేక పోరాటాలు చేసి నల్లగొండ జిల్లాకు మిషన్ భగీరథ నీళ్లు అదే విధంగా శివన్నగూడ ప్రాజెక్టు సాధనలో అంశాలస్వామి కీలక భూమిక పోషించాడు. అంశాల స్వామి ఆకాల మరణం పట్ల యావత్ నల్లగొండ జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలను కూడా దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆయన మరణం వారి కుటుంబంతో పాటు వారి ఫ్లోరోసిస్ వ్యాధిగ్రస్తులకు తీరని లోటన్నారు. అంశాలస్వామి మృతి పట్ల మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సంతాపం తెలిపి భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో అంశాలస్వామి పాడె మోసి రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శులు చల్లమల్ల కృష్ణారెడ్డి, చెరుకు సుధాకర్‌గౌడ్, భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి, మర్రిగూడ మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, నామాపురం ఎంపిటిసి సరిత నగేష్, శివన్నగూడ సర్పంచ్ చిట్యాల సబిత యాదగిరిరెడ్డి, బాలం నర్సింహ తదితర నాయకులు అంశాలస్వామి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు.

## సంక్షేమ పథకాలపై.. ఆశలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభుత్వ సమాచారం ప్రకారం కీలకమైన ఈ మూడు సంక్షేమ పథకాల అమలును ఫిబ్రవరి నెలలో అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఫిబ్రవరి నెలలో జరగకపోతే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఈ సంక్షేమ పథకాలు అమలు కావచ్చని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్వంత స్థలం ఉన్నవారికి ఇళ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం ప్రభుత్వం చేస్తుందని ప్రచారం జరిగినా ఆ తరువాత రూ. 3 లక్షలు అందజేస్తామని పేర్కొంది. ఈ లెక్కన ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు సుమారుగా 28 వేల కెసిఆర్ ఇళ్ల పథకం మార్గదర్శకాలను రూపొందించడంపై ప్రభుత్వం గత ఏడాది కాలంగా కసరత్తు చేస్తుంది. కెసిఆర్ ఇళ్ల పథకం మార్గదర్శకాలను ఎప్పుడు ఖరారు చేస్తారా అనేది ఆసక్తిగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లోఈ పథకంపై పేద కుటుంబాలు చాలా ఆశలు పెట్టుకున్నారు. ఆర్థిక సంవత్సరంలో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 1500 దళిత బంధు యూనిట్‌లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ యూనిట్లకు ఆర్థిక సహాయం చేసేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు కూడా చేశారు. ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి చివరి నాటికి మూడు దశల్లో దళిత బంధు పథకం కింద లబ్దిదారుల ఎంపిక ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. గత ఏడాది అక్టోబర్‌లో మొదటి విడతలో 500 మంది లబ్దిదారులను ఎంపిక చేయాలని నిర్ణయించారు. ఆ తరువాత ఈ ప్రక్రియ నిలిచిపోయింది. తాజాగా పథకం మార్గదర్శకాలలో మార్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో దళిత బంధు కింద లబ్దిదారుల ఎంపిక పూర్తిగా ఆగిపోయింది. మరో రెండు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తోంది. ఈలోపు ప్రతి నియోజకవర్గంలో 1500 మంది లబ్దిదారులకు దళితబంధుకు ఒకేసారి ఎంపిక చేయడం అసాధ్యంగా కనిపిస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 8 వేల దళిత బంధు యూనిట్లు జిల్లాకు మంజూరు కావాల్సి ఉంది. ఈ పథకంపై దళిత కుటుంబాలు కొండంత ఆశలు పెట్టుకున్నారు. సబ్సిడీ గొర్రెల పథకం రెండవ విడత అమలు కొరకు జిల్లాలో దాదాపు 10 వేల మంది గొల్ల కురుమలు ఎదురుచూస్తున్నారు. అదిగో పథకం అమలు అంటూ ప్రతి నెల ప్రచారం జరుగుతున్నా ఆచరణలో మాత్రం సబ్సిడీ గొర్రెల పథకం అమలు జరగడం లేదు. ఇదిలా ఉండగా రెండవ విడతలో యూనిట్ విలువ రూ. 1.25 లక్షలు నుండి రూ. 1.75 లక్షలకు పెంచారు. 75 శాతం సబ్సిడీ కింద యూనిట్‌కు ప్రభుత్వం రూ. 1,31,250 చెల్లిస్తుంది. రూ. 43,750 లబ్దిదారుడి వాటాగా ప్రభుత్వం నిర్ణయించింది. చాలా వరకు అర్హులైన లబ్దిదారుల నుండి బ్యాంకు డిడిలను కూడా తీసుకున్నారు. ప్రజాప్రతినిధులు ప్రతి నెలా సబ్సిడీ గొర్రెల పథకంపై ప్రకటనలు చేయడం తప్ప అమలు చేయడం లేదు. జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో గొల్ల, కురుమలు రెండో విడత పథకం కొరకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## దశాబ్ద కాలంగా వెయ్యి రూపాయలే

**(మొదటి పేజీ తరువాయి..)**

గత దశాబ్ద కాలంగా ఏజెన్సీలు నెలకు రూ. 1000 వేతనం తీసుకుంటున్నారు. వేతనాల చెల్లింపులో 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో సదరు గౌరవ వేతనం ఏ మూలకు సరిపోతుందని వాపోతున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ వేతనాలు రూ.3 వేలకు పెంచుతామని గత సంవత్సరం మార్చిలో హామీ ఇచ్చారు. నేటికీ అమలు చేయలేదని వారు ఆవేదన చెందుతున్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకనుగుణంగా వేతనాలు పెంచడం లేదు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నెలకు రూ. 22 వేలకు గౌరవ వేతనాన్ని పెంచాలని కోరుతున్నారు. మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటియు నాయకులు ఎన్నిసార్లు ఆందోళన చేపట్టినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమంటున్నారు. కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు భోజన పథక ఏజెన్సీలకు నెలకు రూ. 10 వేలు వేతనం చెల్లిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం మాత్రం రూ. 3 వేలు వేతనం ఇస్తామని ఇచ్చిన హామీ అమలు చేయడం లేదంటున్నారు. ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు కేంద్ర ప్రభుత్వం, 8, 9, 10 తరగతులకు మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. 8, 9, 10 తరగతుల మధ్యాహ్న భోజన పథక బిల్లులు 2022, డిసెంబర్ నెల అందలేదని ఏజెన్సీల సభ్యులు అంటున్నారు. 2023, జనవరి కూడా పూర్తి కావస్తున్నందున బిల్లులు బకాయి పడడంతో అప్పులు తెచ్చి విద్యార్థులకు భోజనాన్ని అందించాల్సిన పరిస్థితి నెలకొందంటున్నారు. మెనుకు సంబంధించి బిల్లులు 48 పైసలు పెంచుతామని ప్రకటించి అమలు చేయడం లేదని వారు వాపోతున్నారు. దీంతో భోజన పథక నిర్వహణ భారంగా తయారైంది. తప్పనిసరి పరిస్థితుల్లో పథకాన్ని నిర్వహిస్తున్నామని ఏజెన్సీలు పేర్కొంటున్నాయి. పెరిగిన ధరల దృష్ట్యా వారానికి మూడు కోడిగ్రుడ్లు పెట్టాలంటే భారమవుతుంది. ఒక్కొక్క కోడిగుడ్డు ధర రూ. 6.50లు కాగా ప్రభుత్వం కేవలం రూ. 5 మాత్రమే చెల్లిస్తుండడంతో మిగిలిన భారం ఏజెన్సీలు భరించాల్సి వస్తుంది. ఫలితంగా నష్టపోతున్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా బిల్లుల పెంపు అమలు చేయనందున పథక నిర్వహణకు కావాల్సిన సరుకులు, గుడ్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే సరఫరా చేయాలని పలు ఏజెన్సీల సభ్యులు కోరుతున్నారు. సరుకులు సరఫరా చేస్తే విద్యార్థులకు భోజనం తయారు చేసి అందజేస్తామంటున్నారు. సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్స్ ఇవ్వాలని గుర్తింపు కార్డులు జారీ చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ఏజెన్సీలు డిమాండ్ చేస్తున్నాయి. వయస్సుతో సంబంధం లేకుండా పెన్షన్ సౌకర్యం కల్పించాలని, నెలవారీగా బిల్లులు చెల్లించి గ్రుడ్లు, సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరుతున్నారు. పెరిగిన మెను చార్జీలు వెంటనే అమలు చేయాలంటున్నారు. వేతనాలు, బిల్లులు పెంచకపోతే పథక నిర్వహణ భారమై ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోక తప్పదంటున్నారు. అదే విధంగా ఎక్కువ శాతం పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంట గదులు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో పాఠశాల ఆవరణల్లో భోజనాన్ని తయారు చేసి విద్యార్థులకు అందించాల్సిన పరిస్థితి నెలకొంది. అసంపూర్తిగా ఉన్న వంట గదుల నిర్మాణం పూర్తిగావించాలని పలువురు కోరుతున్నారు.

## మన ఊరు మన బడి పనులు

రావికుంట తండా, గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పనుల పురోగతిని తనికీ చేసి విద్యార్థులతో ముచ్చటించి బోధన గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నిర్మాణ పనులు జరుగుతున్నందున పిల్లల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు. పూర్తయ్యే పనులకు ఎంబి, తదితర రికార్డులను వెంటనే సమర్పించి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటాచారి, ఎంపీఓ హరిసింగ్‌నాయక్, విద్యాధికారి గోపాలరావు, పీఆర్ ఏఈ రంగారావు, ఆయా గ్రామాల సర్పంచులు పోనుగోటి నరసింహారావు, బూక్య బుబా మల్సూర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి

వానాకాలం ఏ పంటను సాగు చేశారు. వానాకాలం పటంగా వేసిన పత్తి దిగుబడి ఎంత వచ్చింది. మార్కెట్‌లో దర ఎంత ఉన్నది. పంట చేతికొచ్చేవరకు ఎన్ని తడులు నీళ్లు పెట్టారు. తదితర అంశాలను అడిగి తెలుసున్న మంత్రి ప్రస్తుతం చాలా మంది రైతులు పత్తి సాగు తరువాత తమ భూములను ఖాళీగా ఉంచడం పట్ల అలా ఎందుకు ఉంచారని అడిగారు. నీళ్లు, కరెంట్ పుష్కలంగా ఉండటంతో దిగుబడి పెరిగిందని రైతులు పోన్నబోయిన సైదులు, నూకల జానయ్యలు మంత్రికి వివరించారు. భూముల పక్కనే కాలువ ద్వారా కాళేశ్వరం నీరు వెళుతున్న ఖాళీగా ఉంచడం బాగోలేదని అన్నారు. సూర్యాపేట వంటి పట్టణాలు గ్రామాలకు దగ్గరగా ఉండటంతో మారెట్లో డిమాండ్ ఉన్న పంటల సాగును రైతులు చేపట్టాలన్నారు. మంత్రి వెంట పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మది బిక్షం, సూర్యాపేట జడ్పిటీసీ జీడి బిక్షం అనాజిపురం సర్పంచ్ చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, పెన్‌పహాడ్, యూత్ మండల అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలు

కళ్యాణ వైభోగం జరుగుతున్నందున జిల్లా నలు మూలలనుండే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాలనుండి అశేష భక్త కోటి తరలివస్తూ గట్టుపై ఎంతో కోలాహల వాతావరణం నెలకొన్నది.శైవాగమ వేదపండితులు అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితావధాని, పి.నీలకంఠశివాచార్య, ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మలు శైవాగమశాస్త్ర ప్రకారం ఉత్సవాలను ప్రారంభించి మంత్రి, ఎమ్మెల్యే,జడ్పీ చైర్మన్‌లతో ఆలయ మహామండపంలో మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.స్వామి వారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి మహామండపంలో స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందించి వేదాశీర్వచనాలను అందజేశారు. అనంతరం ఆయన ఆలయ పరిసరాలలో కలియతిరిగి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యేకు సూచించారు.

ఆలయ పరిసరాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రథసప్తమి రోజున పరమేశ్వరుని కళ్యాణోత్సవం జరిగే ఏకైక శైవ క్షేత్రం చెర్వుగట్టు అన్ని ఆయన అన్నారు. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి కూడా వచ్చే భక్తుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం భద్రత, త్రాగు నీటి సౌకర్యం, పార్కింగ్, సానిటేషన్,క్యూలైన్లు వంటి అన్ని సదుపాయాలను కల్పించారని,భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి సంయమనంతో ఉత్సవాలలో పాల్గొని స్వామి అమ్మవర్ల కృపకు పాత్రులు కావాలని ఆయన అన్నారు.మహిమాన్వితమైన క్షేత్ర అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆయన అన్నారు.

**ఉత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన కార్యక్రమాలు :**

ఉదయం - వేదమంత్రోచ్ఛరణ, యాగశాల ప్రదక్షిణ, గణపతి పూజ, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, పుణ్యహవాచనము,పంచగవ్య ప్రాశన,ప్రోక్షణ,ప్రాశన, ఋత్వికవరణ దీక్షాధారణ, అఖండస్థాపన, త్రిశూల పూజ,నీరాజన మంత్రపుష్పము,తీర్థప్రాద వినియోగములు, సాయంకాలం - మృత్సంగ్రహణ, అంకురార్పణ, ప్రధాన కలశారాధన, మదనాగ్నిచే అగ్ని ప్రతి ష్ఠాపన, ఆవరణ హక్షమము, మూలమంత్ర హోమములు, ధ్వజా రోహణ, శాలాబలిహరణ,నీరాజన మంత్రపుష్పములు. రాత్రికి (తెల్లవారితే ఆదివారం ఉదయం 4 గం.లకు ) స్వామి వారి కళ్యాణోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వహణఅధికారి ఎస్.నవీన్ తెలిపారు.

**గట్టుపై ఉత్సవ శోభ:**

ఉత్సవాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం గట్టుపై ఉన్న స్వామి వారి ప్రధాన ఆలయంతో పాటు ఇతర దర్శనీయ స్థలాలను, గట్టు కింద అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.నంది విగ్రహం, ప్రధాన ఆలయ గాలిగోపురం, మహామండపం, పార్వతీ అమ్మవారి ఆలయ గోపురం, మెట్ల దారిలో ఉన్న రాజగోపురాలకు రంగులద్ది విద్యుత్ దీపాలతో అలంకరించడంతో బ్రహ్మోత్సవ వైభవాన్ని చాటుతున్నాయి. కళ్యాణ వేదిక ఎదురుగానే యాగశాలను నిర్మించి హోమములను జరుపుతున్నారు.భక్తుల సౌకర్యార్థం ఘాట్‌రోడ్డుపై రెండు చోట్ల నూతనంగా మరుగుదొడ్లు నిర్మించారు.పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా నార్కట్‌పల్లి, కట్టంగూరు,యల్లారెడ్డిగూడెం,గ్రామాల పంచాయితీ సిబ్బంది సేవలను తాత్కాలికంగా వినియోగించుకుంటున్నారు. కరోనా,స్వైన్ ఫ్లూ, ఇంకా ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తకుండా గట్టు పైన, కిందా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందితో నిరంతర అత్యవసర వైద్య సేవలను అందిస్తున్నారు.చెర్వుగట్టుకు చేరుకునే అన్ని మార్గాలలో కూడా పెద్ద పెద్ద తోరణాలను ఏర్పాటు చేసి దేవస్థానం వారు భక్తులకు స్వాగతం పలుకున్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు ఎస్పీ పర్యవేక్షణలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు నార్కట్‌పల్లి ఎస్సై బి.రామకృష్ణ తెలిపారు.

**బ్రహ్మోత్సవాలలో నేటి కార్యక్రమాలు:-**

ఉదయం గవ్యాంత పూజలు,మార్జనలు,గర్తంన్యాసం,యంత్రస్థాపన,శిఖర స్థాపనలు,పూర్ణాహుతి, విశిష్ట అతిథుల సమక్షంలో మంగళవాయిద్యాలతో, వేదపఠనంతో, ఆలయ ప్రదక్షిణ, విఘ్నేశ్వర పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, ఆశీర్వచనము, మహానివేదన, నీరాజన మంత్ర పుష్పము, తీర్థప్రసాద వినియోగము, సాయంత్రం అంకురార్పణ, మద నాగ్నిచే అగ్ని ప్రతిష్ఠాపన,దీక్షాహోమము,ధ్వజారోహణ,రాత్రి "శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవము"(తెల్లవారితే శనివారం ఉ.4 గంటలకు) రథ సప్తమి (సూర్య జయంతి) సందర్భంగా సూర్యభగవానుని ఆరాధన, ప్రత్యేక పూజలు, ఆదిత్యహృదయం పారాయణం, సూర్యనమస్కారాలను ఆచరించారు.

**బ్రహ్మోత్సవాలకు తరలివస్తున్న భక్తులకు స్వాగతం**

వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం వారు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అనేక ఏర్పాట్లు చేస్తున్నారు.ఇప్పటికే స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ప్రచార రథం అనేక గ్రామాలలో మరియు ఇతర జిల్లాలో కూడా ప్రచారం నిర్వహిస్తుండగా ముఖ్య ప్రదేశాలలో ప్రత్యేక ఆర్చీలు, పోస్టర్లు మరియు ఫ్లెక్సీలతో స్వామి వారి బ్రహ్మోత్సవాలకు తగిన ప్రచారం నిర్వహిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ తెలిపారు.అశేశంగా తరలి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని మౌళిక వసతులను, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఏర్పడకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకున్నట్లుగా ఆయన వివరించారు. అదే విధంగా కరోనా వ్యాప్తి నేపథ్యంలో పూర్తి జాగ్రత్తలు వహించి తమను తమ కుటుంబ సభ్యులను కరోనా నుండి రక్షించుకునేందుకు గాను తప్పనిసరిగా మాస్కులు ధరించడం, సానిటైజరల వినియోగం, భౌతిక దూరాన్ని పాటించడం వంటి విషయాలను పాటించాలని కోరారు.

# మునుగోడులో కాంగ్రెస్ బలోపేతానికి చలమల సుడిగాలి పర్యటన

*మర్రిగూడ, జనవరి 29 ప్రభాతవార్త*

మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నాడని, అందు కోసం నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకు సుడిగాలి పర్యటన చేస్తూ కార్యకర్తలను ఆదుకుంటున్నారని పలువురు పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలోని శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు దేశ వ్యాప్తంగా ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం కొట్టాల గ్రామం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ భర్త గంట నర్సింహ మృతి పట్ల భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను



పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెండు నర్సింహారెడ్డి, కుక్కడపు ముత్యాలుగౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరపంగు శ్రీనివాస్, రాష్ట్ర బిసి కోఆర్డినేటర్ ముద్దం నర్సింహగౌడ్, శ్రీనివాస్‌నాయక్, జంగయ్య, ఇబ్రహీం, వెంకటేష్, యాదయ్య, శ్రీనివాస్‌గౌడ్, విష్ణు, వెంకటేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# చల్లటి గాలి ... చక్కని నీడ

*చిట్యాల రూరల్, జనవరి 29 ప్రభాతవార్త*



పర్యావరణ పరిరక్షణ, 33 శాతం అడవుల విస్తీర్ణమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం రెండవ విడతను చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లిలోని గ్రామ శివారులో 2016, జూలై 8న సీఎం కెసిఆర్ వేప మొక్క నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారికి ఇరువైపులా మూడు వరుసలలో మొక్కలు నాటారు. ఎండా వానా తేడా లేకుండా వాటిని జాగ్రత్తగా సంరక్షించడంతో ప్రస్తుతం అవి ఏపుగా పెరిగి బాటసారులకు చల్లటి గాలిని, చక్కటి నీడను అందిస్తున్నాయి. దీంతో ఆ ప్రాంతం చిట్టడవిని తలపిస్తోంది.

# నేలమర్రిలో మైక్రో ఫైలేరియా క్రిముల గుర్తింపు స్పెషల్ డ్రైవ్

*మునగాల, జనవరి 29 ప్రభాతవార్త*



మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నేలమర్రి గ్రామంలో శనివారం రాత్రి డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్ పర్యవేక్షణలో ముందస్తుగా బోదకాలు వ్యాధి నిర్ధారణ కొరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య సిబ్బంది ఐదు బృందాలుగా ఏర్పడి 50 మంది వైద్య సిబ్బందితో 500 మంది ప్రజల నుండి నమూనాలు సేకరించి జిల్లా ఫైలేరియా లేబోరేటరీకి పంపించినట్లు వైద్యాధికారి యెల్లా శ్రీశైలం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి మురికి నీళ్లలో పెరిగే ఆడ క్యూలెక్స్ దోమ కుట్టడం ద్వారా బోదకాలు వ్యాధి సంక్రమిస్తుందని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. దోమ తెరలు వాడాలని, మరుగుదొడ్ల గాలి గొట్టాలకు జాలీలు అమర్చు కోవాలన్నారు. ప్రతి సంవత్సరం వైద్య సిబ్బంది ఇస్తున్న డీఈసీ మాత్రలు భాద్యతగా ప్రతి ఒక్కరు మింగా లని, బోదకాలు ఉన్న పాత వారికి ప్రతి ఆరు నెలలకొకసారి 12 రోజులు, కొత్త కేసులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి 12 రోజుల చొప్పున మాత్రలు మింగించా లన్నారు. ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ప్రజలంతా వైద్య సిబ్బందికి సహ కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జలగం సోమయ్య, జిల్లా ఉప మలేరియా అధికారి షాబుద్దీన్, సబ్ యూనిట్ ఆఫీసర్ అంజయ్య, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్లు స్వాతి, కవిత, హెల్త్ అసిస్టెంట్లు లింగం రామకృష్ణ, మధుకర్, లింగయ్య, సురేష్, ఎఎన్ఎంలు శాంతమ్మ, లలిత, పద్మ, నర్సమ్మ, నాగమణి, సుచరిత, మమత, పావని, ఆశా వర్కర్లు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

*అనంతగిరి, జనవరి 29 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ బుర్రా రజిత ఆధ్వర్యంలో శ్రీ అంబికా హెల్త్ కేర్ ఆర్గనైజేషన్ వారు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. హెల్త్ కా ్యంపును ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ రజిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్య సమస్యల కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ శిబిరంలో సుమారు 300 మందికి పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకన్న, అంబిక హెల్త్ కేర్ ఆర్గనైజేషన్ చైర్మన్ రెడ్డం నాగ నర్సిరెడ్డి, ఇటికల వెంకటేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

*చిట్యాల రూరల్, జనవరి 29 ప్రభాతవార్త*



25 ఏళ్ల కిందట ఒకే తరగతిలో కలిసి మెలిసి చదువుకున్న విద్యార్థులకు నాటి జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయి. మళ్లీ కలుసుకుని బాల్యం నాటి మధుర క్షణాలను పంచుకోవాలనుకున్నారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం నార్కెట్‌పల్లిలో వివేరా హోటల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కష్ట సుఖాల్లో భాగ స్వాములయ్యారు. నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు పాఠాలు చెప్పి ఉన్నతులుగా తీర్చిదిద్దిన నాటి ప్రధానో పాధ్యాయులు లక్ష్మీనర్సింహారావు, గురువులు కుకుడాల గోవర్ధన్, కంచనపల్లి నారాయణ, లింగాచారిలను విద్యార్థులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. దూర ప్రాంతాలలో ఉన, ఉన్నత స్థానాలకు ఎదిగిన వారంతా ఒకే వేదికపై కలుసుకుని ప్రస్తుత హోదాను తెలుపుతూ గురువులతో ముచ్చటించారు. పూర్వ విద్యార్థులు ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. స్వీయ చిత్రాలు తీసుకుని ఆటపాటలతో రోజంతా సందడిగా గడిపారు. పూర్వ విద్యార్థి మేడబోయిన మల్లేష్ స్వాగతోపన్యాసం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత 25 ఏళ్ల క్రితం విడిపోయి సమ్మేళనంలో కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పూర్వ ప్రధానో పాధ్యాయులు లక్ష్మీనర్సింహారావు మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువులు చదివి డాక్టర్, ఇంజనీర్, ఉపాధ్యాయులు, నాయ కులుగా ఉన్నత స్థాయిలో స్థిరపడి గ్రామానికి మంచి పేరు తీసుకు రావడం పట్ల అభినం దించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేడబోయిన మల్లేష్, పల్లపు బుద్దుడు, కుంభం ప్రభాకర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ నర్సింహ, ఉయ్యాల చంద్రశేఖర్, ట్రాన్స్‌కో అసిస్టెంట్ ఇంజనీర్ ఐతరాజు లక్ష్మణ్, పోలగోని నరేష్, గోపగోని మహేశ్వరి, ఉయ్యాల సంధ్యారాణి, సంపూర్ణ, వసంత, అనిత, మంగమ్మ, జక్కలి అయిలయ్య, సుంకరి వెంకన్న, ఉయ్యాల సైదులు, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మృతి

*నడిగూడెం,జనవరి 29 ప్రభాతవార్త*



మండలంలోని తెల్లబెల్లి గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు రౌతు చిలకమ్మ(90) ఆదివారం మృతి చెందారు. సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె చురుకైన పాత్ర పోషించారు. రైతుల సమస్యలపై రాజీలేని పోరు సాగించారు. మునగాల పరగణాలో సా ్వతంత్ర్యానికి ముందు జమీందార్‌కు వ్యతిరేకంగా ఒక వైపు రైతులు, మరో వైపు సీపీఎం నాయకులు పోరాటాలు నిర్వహించగా రైతుల పక్షాన నిలబడి ఆమె పోరు సాగించి రైతుల సమస్యలు పరిష్కరించారు. ఆమె మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు సంతాపం ప్రకటించారు. మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె మృతి తీరని లోటన్నారు. ఉద్యమంలో ఆమె నిర్వహించిన పాత్రను గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర బిజెపి నాయకులు కనగాల వెంకట్రామయ్య, వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు, సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య, మాజీ ఎంపిటిసి నలమాద నారాయణరావు, రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు తదితరులు ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు.

# పోస్టల్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ రూరల్, జనవరి 29 ప్రభాతవార్త*

తపాలా శాఖ ద్వారా ఖాతాదారులకు అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోదాడ పోస్టుమాస్టర్ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంఒ మతీన్‌లు పేర్కొన్నారు. ఆదివారం సూపరింటెండెంట్ డివిజన్ పిలుపు మేరకు పెరిగిన వడ్డీ రేట్లపై ప్రజలకు విస్తృత ప్రచారంలో భాగంగా కోదాడ తపాలా శాఖ కార్యాలయం నుండి ఖాతాదారులకు అవగాహన కల్పిస్తూ తపాలా శాఖ సిబ్బందితో కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జనవరి నుండి వడ్డీ రేట్లు భారీగా పెంచినందున పోస్టల్ ద్వారా సేవింగ్స్, సుకన్య సమృద్ధి యోజన, తపాలా జీవిత భీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రతి ఒక్కరూ తపాలా శాఖ నందు ఖాతాలు తెరచి కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా పెరిగిన వడ్డీ రేట్లతో ఖాతాదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ పోస్టల్ సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే కిషోర్

**నూతనకల్, జనవరి 28, (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ టీఆర్ఎస్ పార్టీ నాయకులు గాదుదల అవిలయ్య మాతృమూర్తి గాదుదల



లింగమ్మ ఇటీవల మృతిచెందగా శనివారం వారి దశదినకర్మకు తుంగతుర్తి శాసనసభ్యులు గాదరికిషోర్ కుమార్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఎస్ఎ రజాక్, ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పిటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, ఎంపీటీసీ గాదుదల రజిత, లింగరాజు, కుటుంబ సభ్యులు గాదుదల పరమేష్, సతీష్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: ఎంపీపీ కవిత

**తుంగతుర్తి, జనవరి 28, (ప్రభాతవార్త):**

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ



వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అవసరం అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించినప్పుడే ప్రగతి పథంలో ఉంటారని అన్నారు. ఈ మేరకు విద్యార్థులు ఉపాధ్యాయ వేషధారణలో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థుల వేషధారలు పలువురుని ఆకట్టుకున్నాయి. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ నాగలక్ష్మీ, ఉపాధ్యాయులు శారద, లక్ష్మీ, సరితతో పాటు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## గాదరి పరామర్శ

**మద్దిరాల, జనవరి 28, (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని జి. కొత్తపల్లి గ్రామంలో జెడ్పిటీసీ సురంబ తండ్రి నామాల వెంకటయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు ఎస్ఏ రజాక్, మండల సర్పంచులు ఫోరం అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీరాంరెడ్డి, మల్లు కపోతంరెడ్డి, కన్నవీరన్నగౌడ్, వల్లపు రమేష్‌యాదవ్, జలకర చంద్రమౌళి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్రంలో నీరా కేంద్రం ఏర్పాటు చేయాలి బొమ్మగాని శ్రీనివాస్

**తుంగతుర్తి, జనవరి 28, (ప్రభాతవార్త):**

జిల్లా కేంద్రంలో నీరా కేంద్రం ఏర్పాటు చేసి గీత కార్మికులకు ఉపాధి కల్పించాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం జిల్లా గౌరవ



అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్‌కోరారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేసేది గీత పనివారల సంఘం అని అన్నారు. గీత కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి జీవన అభివృద్ధికి ఆర్థిక సాయాన్ని అందించాలని కోరారు. సంఘం బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం నాయకులు పులిపంపుల సైదులుగౌడ్, రాజారాం, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, కేశగాని సైదులు, గునిగంటి సంతోష్‌గౌడ్, గోపగాని రమేస్‌గౌడ్, అండెం మహేస్‌పాల్గొన్నారు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులుగా బుచ్చయ్యగౌడ్

**నూతనకల్, జనవరి 28, (ప్రభాతవార్త):**

గౌడ జన హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులుగా మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బిక్కి బుచ్చయ్యగౌడ్ ఎంపికైనట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గౌడ హక్కుల



సాధనకు జిల్లా ఉపాధ్యక్షునిగా నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్ సహకరించిన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నారాయణగౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. గౌడ హక్కుల సమితి కార్యాచరణకై గౌడ ఆత్మీయ సమ్మేళనం సమావేశం నూతనకల్ మండల కేంద్రంలో ఆదివారం జరుగుతుందని, ఈ రాష్ట్ర నాయకులతో పాటు ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, సూర్యాపేట గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మరిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, తుంగతుర్తి ఎంపీపీ గుండగాని రాములుగౌడ్, సూర్యాపేట కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, నూతనకల్ పాక్స్ చైర్మన్ కనకటి వెంకన్నగౌడ్, మాజీ ఎంపీపీ తాడూరి లింగయ్యగౌడ్, మాజీ కౌన్సిలర్ వర్దెల్లి శ్రీహరి గౌడ్ తదితర గౌడ పెద్దలు పాల్గొంటారని తెలిపారు.

## చలో ఢిల్లీ విజయవంతం చేయాలి

**ఆత్మకూర్ఎస్, జనవరి 28, (ప్రభాతవార్త):**

కృష్ణా జిల్లాలో తెలంగాణ వాటా కేటాయించాలని విభజన చట్టం హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జన సమితి జనవరి 30, 31 తేదీల్లో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలంగాణ జనసమితి మండల అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి కోరారు. శనివారం ఆత్మకూర్ఎస్ మండలం కందగట్ల గ్రామంలో చలో ఢిల్లీ పోస్టరు ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చేయడంలో కేసీఆర్ విఫలమయ్యాడు. అనిమర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి, జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్‌గౌడ్, మండల నాయకులు దండంపెల్లి, మహేస్‌గౌడ్, తిరుమల్, వెంకటరెడ్డి, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సదరం క్యాంపు స్లాట్ బుకింగ్ టైం పెంచాలి

**పెన్‌పహాడ్, జనవరి 28, (ప్రభాతవార్త):**



సదరం క్యాంపు బుకింగ్ టైం పెంచాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎంతో మంది వికలాంగులు మీసేవ వద్దకు వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అన్ని గ్రామాల్లో మీ సేవ సౌకర్యం లేక మండల కేంద్రానికి వచ్చేసరికి టైం అయిపోవడంతో వికలాంగులు ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ప్రతి నెల మండల కేంద్రంలోని క్యాంపు ఏర్పాట్లు చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి స్పందించి స్లాట్ బుకింగ్ టైం మూడు గంటలపాటు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## వ్యవసాయ కార్మికులకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు**

**ఆత్మకూర్ఎస్, జనవరి 28, (ప్రభాతవార్త):**

వ్యవసాయ కార్మికులకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని ఏపూర్ గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు



కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో 60 శాతంపైగా వ్యవసాయంపై ఆధారపడి వ్యవసాయ కార్మికులు జీవిస్తున్నారని, వారికి ప్రభుత్వం ఉచితంగా విద్య, వైద్యం ఉపాది కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించి కూలీలకు 200 రోజులు పనులు కల్పించి రోజు రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక మండల అధ్యక్షులు బోయిళ్ల సాంబయ్య, కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి బెల్లంకొండ ఇస్తారి నాయకులు జయమ్మ, వెంకన్న, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల యువజన సంఘం మండల మహాసభను జయప్రదం చేయాలి

**ఆత్మకూర్ఎస్, జనవరి 28, (ప్రభాతవార్త):**

మండలం బొప్పారం గ్రామంలో పివైఎల్ కరపత్ర ఆవిష్కరణ ప్రగతిశీల యువకులం జగతిలోని దివ్వలం అంటూ యువతరం దేశం కోసం సమాజ మార్పు కోసం నిండు ప్రాణాలను జీవితాలను త్యాగం చేసిన చరిత్ర యువతకు ఉన్నది భగత్‌సింగ్ ఆజాద్ చంద్రశేఖర్ ప్రసాద్ అల్లూరి వారసులుగా తమ బాధ్యతను గుర్తుచేస్తుంది. కేంద్రంలో ఉన్న బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీలను విస్మరించింది. యువతను మతం పేరుతో కులం పేరుతో మూఢనమ్మకాల పేరుతో టీచర్లపై లాయర్లపై అంబేద్కర్ వాదులప ప్రశ్నించే గొంతులను కారగారాలకు పంపుతున్నారు. అన్ని రంగాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయలేదు ఎన్నికలలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది. కేంద్ర రాష్ట్రాలో ప్రభుత్వాల పనితీరుపై యువత మేల్కొనాలి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరులో సమసమాజ స్థాపనకై సాగే సమరంలో ఈ ప్రభుత్వాల తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సామ్రాజ్య విష సంస్కృతి నుండి బయటపడి నూతన సమాజ ఆవిర్భావం వైపు అడుగులు వేయాలని సమాజ మార్పు కోసం జరిగే పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే ఆత్మకూర్ఎస్ మండల పరిధిలోని బొప్పారం గ్రామంలో ఫిబ్రవరి 4వ తారీఖున జరిగే మండల మహాసభను యువత కదిలి రావాలని కోరుకుటున్నారు.

## 29 ఏళ్ల కలయిక అవధులు లేని ఆనందం

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మోతె, జనవరి 29, ప్రభాతవార్త:

1993/94 విద్యా సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండలంలోని మామిల్లగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆనాటి మధుర స్మృతులను అందరు గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమ గురువులను శాలువాలతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఉన్నత పదవుల్లో, ఉద్యోగాల్లో, ఇతర దేశాల్లో సైతం ఉన్న 70 మంది మిత్రులు కలిసి తమ గత స్మృతులను గుర్తు చేసుకుని ఉల్లాసంగా ఉడిపారు. విద్యార్థులందరూ కలిసి పాఠశాలలకు బీరువాను అందజేయునట్లు తెలిపారు. వారి ఉపాధ్యాయులు అమృతారెడ్డి, జనార్దన్, నరసింహారావు, శర్మ, ఎంఎల్ఎన్‌రెడ్డి, గార్లపాటి వెంకట్‌రెడ్డి, అంబటి వెంకటరెడ్డి, వెంకన్న, నారాయణ, పాల్గొనగా పూర్వ విద్యార్థులు ఎస్‌కె సిద్దు, ఎండీ సయ్యద్‌మియా, ఉపేందర్, జె. రమేష్, పి. శ్రీనివాస్‌రెడ్డి, ఎం. ప్రభాకర్‌రెడ్డి, పాపారావు, గోవిందరెడ్డి, శేషిరెడ్డి, ఆర్ వెంకటరెడ్డి, రాంరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బ్లడ్ క్యాంప్ ఏర్పాటు హర్షణీయం



సూర్యాపేట, జనవరి 29, ప్రభాతవార్త:

పద్మశాలి యువజన విభాగం, లయన్స్ క్లబ్ వారి ఆద్వర్యంలో ఉచిత బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేయడం హర్షణీయమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎపూరు బస్టాండ్ ఎస్‌బిఐ ఎదురుగా పద్మశాలి యువజన సంఘం, లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత బ్లడ్ చెకప్ క్యాంప్‌కు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. పద్మశాలి యువజన సంఘం, లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం పలువురు స్థానిక ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేకర్, బీఆర్ఎస్ నాయకులు నేరెల్ల మదుగౌడ్, లయన్స్‌క్లబ్ అద్యక్షులు డాక్టర్ రమేష్‌చంద్ర, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఎల్లే సత్యనారాయణ, అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ సూర్యాపేట ఇంచార్జ్ గంజి రామ్‌చరణ్, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షులు ఖమంపాటి రేణుబాబు, వాసవి క్లబ్ రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా సోమన్న

ఆత్మకూర్‌ఎస్, జనవరి 29, ప్రభాతవార్త:



గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా నసీంపేట గ్రామానికి చెందిన దంతూరి సోమన్న ఎంపికయ్యారు. ఆదివారం నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన జిల్లా సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం ఆత్మకూర్ విలేకరులతో ఆయన మాట్లాడుతూ గౌడ గీత కార్మికులకు 5000 రూపాయలు ప్రతి గ్రామానికి 5 ఎకరాలు భూమిని ప్రభుత్వ కేటాయించాలన్నారు. చట్టసభల్లో 40 శాతం రిజర్వేషన్ కల్పించి గీత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు. చౌగాని శ్రీనివాస్‌గౌడ్ చిత్తలూరి విజయ్‌కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిక పట్ల మండల అద్యక్షులు జలగం మల్లేష్, ఆ సంఘం నాయకులు బిక్షంగౌడ్, ప్రవీన్‌గౌడ్, లింగయ్యగౌడ్, జానయ్య, వెంకటనర్సు, /శ్రీను, వెంకన్నలు హర్షం వ్యక్తం చేశారు.

## బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి



అర్వపల్లి, జనవరి 29, ప్రభాతవార్త:

ఫిబ్రవరి 1 నుండి జరిగే అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలను అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ కోరారు. ఆదివారం అర్వపల్లిలోని దేవాలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చిర్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, ఎంపీటీసీ కనుక పద్మశ్రీనివాస్, ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, గ్రామశాక అధ్యక్షులు కడారి నరేష్, ఆలయ దర్మ కర్తలు కోటమర్తి మల్లయ్య, పులిచెర్ల ప్రభు, జూనియర్ అసిస్టెంట్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, వంశపారంపర్య, అర్చకులు రాంబాబు, అయ్యగారు, ఆనంద్, దీక్షితులు, పవన్, బిఆర్ఎస్ నాయకులు దావుల లింగయ్య, బైరవైన పెద్దలు, కృష్ణమూర్తి, నరేష్, శ్రీనివాస్, ఉషయ్య, వెంకన్న, రాజలింగం, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## వేధింపులపై మౌనం వీడాలి



నూతనకల్, జనవరి 29, ప్రభాతవార్త:

బాలికలు తాము ఎదుర్కొంటున్న హింసలపై మౌనం వీడి మాట్లాడాలని ఎంవీ ఫౌండేషన్ మండల బాద్యతలు చిప్పలపల్లి రవి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని యడవెల్లి గ్రామంలో ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిషోర బాలికల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టంపై అవగాహన కల్పించారు. బాలికల పట్ల తదేకంగా చూడడం, ద్వంద్వ అర్దాలు వచ్చి మాటలు మాట్లాడడం, సైగలు చేయడం, వెంబడించడం, బూతు సాహిత్యం చూపించటం, షేర్ చేయడం వంటివి లైంగిక వేధింపుల కిందకి వస్తాయని తెలిపారు. వేదింపులకు గురైతే విషయం తల్లిదండ్రులకు స్నేహితులతో పంచుకోవాలని, తద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికల ప్రతినిధులు, కొరివి అంజలి, బి. శిరీష, సాయి ప్రియ, డి. అనూష, ది. దివ్య, చందన, వైష్ణవి, వర్షిత, భవాని తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి,రావుల పాలనకు చరమగీతం పాడదాం: విశారదస్ మహారాజ్

పెన్‌పహాడ్, జనవరి 29, ప్రభాతవార్త:



తెలంగాణలో రెడ్డి, వెలను దొరరావుల పాలనకు చరమగీతం పాడదామని డిఎస్పీ రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ విశారదస్ మహారాజ్ అన్నారు. శనివారం రాత్రి సింగారెడ్డిపాలెం, పెన్‌పహాడ్ మండల కేంద్రానికి పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేరుకున్న సందర్భంగా డిఎస్పీ జెండా, శిలాపలకం ఆవిష్కరించారు. 10 శాతం లేని అగ్రకుల దొరల రాజ్యాన్ని దింపి 90 శాతం ఉన్న బీసీ, ఎస్టీ, ఎస్సీల, రాజ్యాన్ని నిర్మించేందుకే ఈ స్వరాజ్య పాదయాత్ర అని అన్నారు. పేద వర్గాలు వారి ఓట్లను అమ్ముకోవద్దని ఓట్లను అమ్ముకోవడం మహాపాపమని తెలిపారు. మన ఓట్లతో మన ప్రబుత్వాన్ని స్థాపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో స్వరాజ్య పాదయాత్ర ఇన్చార్జి లక్ష్మణ్, డిఎస్పీ జిల్లా కన్వీనర్ కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కొండమీద శ్రీనివాస్, మహారాజ్ డిఎస్పీ మండల అధ్యక్షులు సురపల్లి సైదులు, మహారాజ్, డిబీఎస్‌యు జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాస్, మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా అద్యక్షులు ఒగ్గు సోమన్న, డిఎస్పీ మండల కమిటీ సబ్యులు ఒగ్గు రాజు, ఒగ్గు కిరణ్‌కుమార్, రాంబాబు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం



పెద్దవూర, జనవరి 29 ప్రభాతవార్త:

క్రీడలతోనే మానసికోల్లాసమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని తుంగతుర్తి గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న యూత్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహభావం పెంపొందుతుందన్నారు. ఈ కార ్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జటావత్ రవినాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందారెడ్డి, పెద్దవూర మండల బిఆర్ఎస్ పారీ ్ట ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకర్‌నాయక్, స్థానిక సర్పంచ్ మెండె సైదులు, ఉట్లపల్లి సర్పంచ్ నరేష్‌నాయక్, ఉపసర్పంచ్ వెంకట్‌రెడి ్డ, గ్రామశాఖ అధ్యక్షులు ముత్యాలు, పెద్దవూర మండల బిఆర్ఎస్ నాయకులు బాలయ్య, ఇతర వివిధ గ్రామాల క్రికెటర్లు పాల్గొన్న వారిలో ఉన్నారు.





## అంజయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

తిప్పర్తి,29జనవరి,ప్రభాతవార్త:

తిప్పర్తి మండలం సైదాబాయిగూడెం గ్రామానికి చెందిన ఏషబోయిన అంజయ్య యాదవ్ అకాల మరణం చెందడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజి జెడ్‌పిటిసి,చంద్రం ఫౌండేషన్ చైర్మన్ డా.తండు సైదులు గౌడ్ ఆదివారం మృతుడు అంజయ్య నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజుపేట ఎంపిటిసి బత్తిని మట్టయ్యగౌడ్, పల్లె శేఖర్, ఆదిమూల్ల ప్రశాంత్, గుండు సంతోష్,విజయ్ , ఏషబోయిన



పరుశురాములు, ఎండి.సుభాన్, రమేష్, గ్రామ పెద్దలు ఉన్నారు.

## ఉచిత మెగా హెల్త్ క్యాంప్

కొండమల్లేపల్లి,29జనవరి,ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి జెడ్‌పిటిసి పసునూరు సరస్వతమ్మ,బిఆర్ఎస్ కొండమల్లేపల్లి ప్రధాన కార్యదర్శి యుగందర్‌రెడ్డిల సౌజన్యంతో ఆదివారం స్థానిక మార్కెట్ యార్డ్‌నందు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అసోసియేషన్ సభ్యులతో,తనయుడు యుగందర్‌రెడ్డితో కలిసి మెగా హెల్త్ క్యాంపును జెడ్‌పిటిసి సరస్వతమ్మ ప్రారంభించారు. అనంతరం స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌టివి మాట్లాడుతూ కొండమల్లేపల్లిలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం గర్వంగా ఉందని అన్నారు.క్యాంపు నిర్వహణకు సహకరించిన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ముందుముందు మరెన్నో కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ క్యాంపులో దాదాపు 200మందికి ఉచిత టెస్ట్‌లు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఉచిత క్యాంపు నిర్వహణలో పాల్గొన్న డాక్టర్స్ నికిత, స్వప్న,మనోచరణ్, తీర్థారాణిలకు అయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్ల శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణకిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమామహేష్, లింగారెడ్డి, ఎం.శ్రీనివాస్‌యాదవ్, యాదగిరి, వెంకట్‌రెడ్డి, కాశయ్య, ఏ.శ్రీనివాస్ యాదవ్,దాస్రు,తాళ్ల సురేష్, డాన్స్ మాస్టర్‌లు క్రాంతి,జగన్, రాక్ స్టార్ రమేష్, కరాటే మాస్టర్

# గంధమల్ల రిజర్వాయర్ కోసం నిధులు కేటాయించాలి

## సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి

ఆలేరుటౌన్, జనవరి 28, ప్రభాతవార్త:

2023/24 వార్షిక బడ్జెట్లో ఆలేరు ప్రాంతానికి సాగుత్రాగు నీరు అందించే గంధమల్ల రిజర్వాయర్ కోసం నిధులు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో శనివారం ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సాధారణ ఎన్నికలకు ముందు సీఎం కేసీఆర్ ఆలేరు ప్రాంతంలో ఒక సభ నిర్వహించి ఆలేరు ప్రాంతానికి సాగుత్రాగు నీరు అందించే గంధ మల్లరిజర్వాయర్ పనులు చేపడతామని ఇక్కడ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. 8 సంవత్సరాలు గడిచిపోయినప్పటికి ప్రభుత్వం ఇప్పటివరకు గందమల్ల రిజర్వాయర్ కోసం తట్టుడు మట్టి తీయలేదని సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా 2023/24 బడ్జెట్లో రిజర్వాయర్ నిర్మాణం కోసం నిదులు కేటాయించాలని యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టు



పనులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆలేరు ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఇక్కడి ప్రజల స్థితిగతులు మార్పు విధంగా ప్రభుత్వం ఇక్కడి ప్రజలకు ఎలాంటి అభివృద్ధి ఫలాలు అందించలేదని లక్షన్నర కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ ఆలేరు ప్రాంతానికి ఏ ఒక్క ప్రాజెక్టు తీసుకురాలేకపోయారని ఇప్పుడు దాదాపు 3 లక్షల కోట్ల బడ్జెట్ అని గొప్పలు చెప్పుకుంటు న్నప్పటికి మరి ఆలేరు ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిదులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో ప్రజలందరిని సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేశ్, సీఐటీయు మండల కన్వీనర్ మొరిగాడి రమేష్, సీపీఎం మండల నాయకులు సూదగాని సత్యరాజయ్య, జూకంటి పౌలు ఘనగాని మల్లేష్, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, డివైఎఫ్ఐ జిల్లా సహ కార్యదర్శి చెన్న రాజేష్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వడ్డేమాన్ విప్లవ్ సీపీఎం నాయకులు మొరిగాడి మహేష్, మొరిగాడి అజయ్, అశోక్, అంజయ్య, మోదీగాడి లక్ష్మన్, కటకం సుదర్శన్, గొడుగు దాసు సంఘీ రాజు, ఎక్కాల దేవి, బాస్కర్ చెక్క బొమ్మగంటి లక్ష్మీనారాయణ, చెక్క పరుశురాములు, నిడిగొండ వాలి ఎర్రరాజు, చౌడబోయిన యాదగిరి, దండు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సీసీతో బంగారు భవిష్యత్తు ఎస్. నారాయణ

ఆలేరుటౌన్, జనవరి 28, ప్రభాతవార్త:

విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవరచుకుని దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఆర్మీ అధికారి సుబేదార్ మేజర్ సుహాస్ కదమ్, ప్రధానోపాధ్యాయులు ఎస్ నారాయణలు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో స్థానిక జడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆలేరు, పోచన్నపేట ఉన్నత పాఠశాలల కాడెట్లకు పదో ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ వింగ్‌కి సంబంధించిన ఎన్‌సీసీ ఏ సర్టిఫికేట్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గల యువతను తయారీ చేసేందుకు ఎన్‌సీసీ ఉపయోగపడుతుందని అన్నారు.



అనంతరం విద్యార్థులకు శారీరక, రాత పరీక్షలో పరీక్షలు నిర్వహించారు. ఈ సైనిక విభాగానికి ఒబందించి డ్రిల్, పరేడ్, వెపన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ అవేర్నెస్, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, ఫీల్డ్ క్రాఫ్ట్ బాటిల్ క్రాఫ్ట్ తదితర అంశాలలో రాత పరీక్ష నిర్వహించారు. శారీరక విభాగంలో 69 మంది విద్యార్థులకు వారి వ్యక్తిగత సామర్థ్యాన్ని పరీక్షించారు. 26 మంది బాలికలు, 43 మంది బాలురు ఈ పరీక్షలలో పాల్గొన్నారు. ఈ పరీక్షలు స్థానిక ఎన్‌సీసీ అధికారులు దూడల వెంకటేష్, బాలారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పదవ తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియన్, వరంగల్ అధికారులు హవల్దార్ విజయ్ బర్దార్, సీనియర్ కాడెట్లు ప్రణయ్, పృథ్వి, మణి, వైష్ణవి, గాయత్రి, లావణ్య, భవత్, అనాస్ తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ ఉచిత వైద్య శిబిరాలు

చౌటుప్పల్, జనవరి 28 (ప్రభాతవార్త)



ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకుని మరింత ఉన్నత విద్యను అభ్యసించాలని ఎల్లగిరి సర్పంచు రిక్కల ఇందిర సత్తిరెడ్డి అన్నారు. దివీస్ యాజమాన్యం ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥శశిధర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వ హించి ఉచితంగా మందులను అందజేశారు. అదే విధంగా ధర్మోజీగూడెంలోని ప్రభుత్వ పాఠశాల, ఎల్లంబావిలో ఉచిత పశువైద్య శిబిరాన్ని సర్పంచు కొండల్ ప్రారంభించారు. అనంతరం ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో డా॥శ్రావణ్‌కుమార్, జి.వెంకటేశ్వర్లు, వి.వంశీ, ఉప సర్పంచు రవీందర్‌రెడ్డి, వార్డు సభ్యులు గుర్రం శైలజ, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ, సిబ్బంది తదితరులున్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే ఆయన అభివృద్ధి

నార్కట్‌పల్లి,జనవరి 28 (ప్రభాతవార్త)

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే ఆయన అభివృద్ధికి నిధులు కేటాయించబడినవి కానీ ఆరువాత ఆలయ అభివృద్ధికి ఎటువంటి నిధులు కేటాయించలేదని, ఆశించినంత అభివృద్ధి జరగలేదని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.శనివారం ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మో త్సవాల ప్రరంభోత్స వంలో ఆయన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పూర్తి స్థాయిలో చేయలేదని, కళ్యాణోత్స వానికి ముందుగానే కళ్యాణ మండపం పనులు పూర్తి చేయకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆలయ అభివృద్ధికి పార్టీలకతీతంగా కృషి చేయాలని ఆయన అన్నారు.ఆయన వెంట ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, వడ్డెగోని నర్సింహ్మ,ప్రజ్ఞాపురం సత్యనారాయణ, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యక్ష దైవం సూర్యారాధన


నార్కట్‌పల్లి,జనవరి 28 (ప్రభాతవార్త)

మానవాళికి ప్రత్యక్షదైవమయిన సూర్యనారాయణస్వామికి ప్రీతికరమైన రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.శనివారం మండలంలోని తిరుమలగిరి గ్రామంలోని స్ఫూర్తి పాఠశాల ఆవరణలో తిరుమల తిరుపతి దేవస్థానం మరియు హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారిచే రథసప్తమి యొక్క విశిష్టతను టిటిడి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ చతుర్వేదుల సత్యనారాయణ శర్మ విద్యార్థులకు వివరించారు.అనంతరం విద్యార్థుల చేత రామాయణంలోని ఆదిత్య హృదయం నుండి 31 శ్లోకాలను రాగయుక్తంగా పాడించి సూర్య నమస్కారాలను చేయించారు.ఈ కార్యక్రమంలో టిటిడి ఇంచార్జ్ సేవల నాయక్యోగా గురువు కరుణాకర్, పాఠశాల ప్రిన్సిపాల్ పొందాల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు నర్సింహ్మా, వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి భూమి పూజ


ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :

మండల కేంద్రంలో శనివారం బొడ్రాయి పునఃప్రతిష్ట భూమి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేపగురువు విజయభాస్కర్‌తో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మ, జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్తా, సర్పంచ్ జెన్నాయిగూడెం నగేష్, ఎంపీటీసీ యాస కవిత, ఎస్ఎం జీ.మధు, ఉపసర్పంచ్ బి.నవ్య, ఉత్సవ పోషకులు ఏనుగు సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అఖిలపక్ష నాయకులు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం అందజేత

ఆలేరుటౌన్, జనవరి 28, ప్రభాతవార్త:



పట్టణ కేంద్రంలో మొదటి వార్డులో ఇటీవల ఆలేటి రాజేశ్వరి అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని, కొండలరావుకు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయాన్ని తెలుసుకొని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో, బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని బియ్యంను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాస్, వార్డు కౌన్సిలర్ చింతలపని సునీత శ్రీనివాస్‌రెడ్డి, ద్వారపు శంకర్, ఉప అధ్యక్షులు దాడిగా అనిల్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులో జూకంటి సంపత్, చిన్నం రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కలకుంట్ల లోకేష్, అంగిడి ఆంజనేయులు, సుదాకర్, జిల్లా మైనార్టీ కార్యదర్శి మకసూద్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెల్ల శ్రీనివాస్, ఎన్ఎస్‌యూఐ టౌన్ అధ్యక్షులు జావీద్, భాను, యాకుబ్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

## యువ ఆర్టిస్టులుగా ఎదగాలి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, జనవరి 28, ప్రభాతవార్త



కళాకారులు తమ నైపుణ్యం ద్వారా యువ కళాకారుల ఎదగాలని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శనివారం కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన యువ దర్శకుడు,ఆర్టిస్ట్ బొడ్డుపల్లి (ఆర్.కే.ఎస్) మహేష్ పెద్దగట్టు లింగన్న జాతర సందర్భంగా చిత్రీకరించిన పెద్దగట్టు లింగన్న జాతర వీడియో సాంగును ఆర్కేయస్ క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్ లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువ కలాకారుడు ఎదిగేందుకు తనవంతు సహాయ, సహకారాలు అందజేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారు బొడ్డుపల్లి మహేష్ అండ్ టీం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్ , మండల పార్టీ అధ్యక్షులు ఊటుకూరి ఏడుకొండలు , పిఏసి యస్ చైర్మన్ నూక సైదులు, నకిరేకల్ మార్కెట్ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పామనగుండ్ల సర్పంచ్ సైదిరెడ్డి, పులిగిల వెంకన్న, ఊటుకూరి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## లింగమంతుల స్వామి జీర్ణోద్ధరణ ఊరేగింపులో పాల్గొన్న అంజియాదవ్

*కోదాడ రూరల్, జనవరి 28 ప్రభాతవార్త*



పట్టణంలో జరిగే లింగమంతుల స్వామి జాతర కోదాడ చరిత్రలో నిలిచిపోయేలా భక్తులు వేలాది మంది పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మల్లెబోయిన అంజియాదవ్ అన్నారు. శనివారం పట్టణంలో కన్నుల పండుగగా పెద్ద ఎత్తున నిర్వహించే లింగమంతుల స్వామి వారి జీర్ణోద్ధరణ నూతన దేవాలయ ప్రతిష్ట విగ్రహాలను కన్నులపండుగగా కళాకారుల నృత్యాలు, మహిళల కోలాటాలు, మంగళవాయిద్యాలు, డిజె సౌండ్‌లతో ఊరేగింపు పట్టణంలో మునుపెన్నడూ లేని విధంగా పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా అంజి యాదవ్ ఉత్సవ దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి యాదవ సంప్రదాయ పద్ధతులలో యాదవులతో కలిసి నృత్యాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో కనీవిని ఎరుగని రీతిలో నిర్వహిస్తున్న లింగమంతుల స్వామి జాతర జరిగే వారం రోజుల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో భగవంతున్ని ప్రార్థించి కోరిన కోరికలు తీర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కతిమాల వెంకన్న, నవీన్ యాదవ్, మల్లేష్, వెంకటేష్, బాబు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధులో దళితులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

*కోదాడ టౌన్, జనవరి 28 ప్రభాతవార్త*



నిరుపేదలైన దళితులకు దళిత బంధు పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని టిఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతాబాబు మాదిగ, జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో టిఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు దళిత బంధు పథకం ప్రవేశపెట్టిన సీఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ పథకం సక్రమంగా అమలు జరగాలంటే రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా రాష్ట్ర స్థాయిలో నిజాయితీ కలిగిన ఐఎఎస్ అధికారిని నియమించి జిల్లా కలెక్టర్, ఎంపీడీవోల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 3న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు, 19న ఇందిరా పార్కు వద్ద మీటింగ్‌లు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కలకొండ ఆదినారాయణ, మండల అధ్యక్షుడు పోలంపల్లి శ్రీను, శ్రీను, వినోద్, మధు, నాగేశ్వరరావు, రామారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిట్స్‌లో ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు

*కోదాడ రూరల్, జనవరి 28 ప్రభాతవార్త*



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు మొదటి సంవత్సరం విద్యార్థినిలకు ఘనంగా స్వాగ తోత్సవ వేడుకలు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ స్వాగతోత్సవ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ పాల్గొని విద్యార్థినిలనుద్దేశించి సీనియర్ విద్యార్థినిలు జూనియర్ విద్యార్థినిలకు ఆదర్శంగా, స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. మొదటి సంవత్సరం నుండే భవిష్యత్ లక్ష్యాలను ఏర్పర్చుకుని పట్టుదలతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు ఎన్. రమేష్, నరేష్‌రెడ్డి, ఎజాజ్, స్రవంతి, జనార్ధన్, అధ్యాపకులు గుగులోతు నాగేశ్వరరావు, వెంకటరమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

## కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలం

*నడిగూడెం, జనవరి 28 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తుందని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. ఏప్రిల్ 5న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే కార్మిక, కర్షక ర్యాలీ, ధర్నాను విజయవంతం చేయా లని కోరారు. ఈ మేరకు నడిగూడెంలో శనివారం ప్రచారం చేపట్టారు. 40 రకాల లేబర్ కోడ్‌లను నాలుగు కోడ్‌లుగా కుదించిన కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు నిరసనగా ధర్నా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మండలంలో ప్రచారం నిర్వహించి కార్మికులను చైతన్యపరిచారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికులు సంక్షోభంలో కూరుకు పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల కృష్ణయ్య, పెంటుసాహెబ్, మహబూబీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## భోజనశాల నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం

*నడిగూడెం, జనవరి 28 ప్రభాతవార్త*

స్థానిక శ్రీ షిర్డిసాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారు. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు అట్లూరి సత్యనారాయణరెడ్డి లక్ష రూపాయలు శనివారం విరాళంగా అందజేశారు. ఆయన భార్య సావిత్రమ్మ జ్ఞాపకార్థం భోజనశాల నిర్మాణానికి విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టు సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తుండడంతో భోజనశాల నిర్మాణానికి ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సాయి సేవా సమితి ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య, పసుపులేటి భిక్షం, మహేష్, ఉపేందర్, ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ తదితరులు పాల్గొన్నారు.



## పెరిగిన పోస్టల్ వడ్డీరేట్లను సద్వినియోగం చేసుకోవాలి

*అనంతగిరి, జనవరి 28 ప్రభాతవార్త*



దేశవ్యాప్తంగా ఈ సంవత్సరం తపాలా శాఖలో అన్ని పోస్టల్ పథకాలకు వడ్డీరేట్లు భారీగా పెరిగాయని, ఆ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ హుజూర్‌నగర్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి. సందీప్ కోరారు. శనివారం మండలంలోని వెంట్రా ంపురం గ్రామంలో బ్రాంచ్ పోస్టల్ ఆఫీస్‌ను ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు. భారత ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకుని పొదుపు పథకాల్లో భాగస్వాములు కావాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి మూడు నెలలకొకసారి వడ్డీరేట్లను సవరిస్తుందని ఇందులో భాగంగా జనవరి 1, 2023 నుండి పోస్టాఫీస్ వడ్డీరేట్లనను భారీగా పెంచిందని వాటికి సంబంధించిన వివిధ పథకాల వడ్డీ రేట్ల వివరాలను వెల్లడించారు. పెరిగిన వడ్డీ రేట్లు ప్రజలకు తెలిపేందుకు ఈ నెల శని, ఆదివారం డివిజన్ వ్యాప్తంగా అన్ని పోస్టాఫీసుల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం. సతీష్, బిపిఎం శ్రీకాంత్, ఎబీపీఎం బాలాజి ఉన్నారు.

## వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

*మునగాల, జనవరి 28 ప్రభాతవార్త*



మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తండ్రి హనుమారెడ్డి ఇటీవల మృతి చెందడంతో శనివారం కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి వారి నివాసానికి వెళ్లి ఎస్పీ కోటిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా హనుమారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## వట్టిపల్లిలో ఘనంగా కాటమయ్య బోనాలు

*మర్రిగూడ, జనవరి 28 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో శనివారం గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠ మహేశ్వరస్వామికి బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గౌడ మహిళలు బోనాలు నెత్తిన ఎత్తుకుని ఆలయానికి చేరుకుని స్వామి వారికి నైవేద్యాలు సమర్పించారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజుగౌడ్, మల్లేష్, సత్తయ్య, సత్యనారి, రాములు, రవి, నరేష్‌గౌడ్, సంఘం నాయకులు ముత్యాలు, శివ, నరేష్, కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 26 మందికి జరిమానా, శిక్ష

*నిడమనూరు, జనవరి 28 ప్రభాతవార్త*

నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టు పరిధిలోని విజయపురి, త్రిపురారం, తిరుమలగిరి, పెద్దవూర, నిడమనూరు, హాలియా మండలాల్లోని 26 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితులకు జూనియర్ సివిల్ జడ్జి జరిమానాలతో పాటు జైలు శిక్ష విధించారు. విజయపురిలో 16, త్రిపురారంలో 4, తిరుమలగిరి 1, పెద్దవూరలో 2, నిడమనూరులో 2, హాలియా పోలీస్ స్టేషన్ల పరిధిలో 1 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా శనివారం వారిని న్యాయస్థానంలో హాజరుపర్చగా ఈ శిక్షలు విధించారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో శిరీన్‌రెడ్డి ప్రతిభ

నకిరేకల్, జనవరి 29 (ప్రభాతవార్త)




జాతీయస్థాయి కరాటే పోటీల్లో నకిరేకల్‌కు చెందిన గుండా శిరీన్‌రెడ్డి చక్కటి ప్రతిభను కనబరిచారు. ఈమేరకు ఆదివారం మేడ్చల్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో శిరీన్‌రెడ్డి పాల్గొని ప్రథమ బహుమతిని సాధించింది. మూడవ తరగతి చదువుతున్న శిరీన్‌రెడ్డి కరాటేలో చక్కటి ప్రతిభను కనబర్చడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా శిరీన్‌రెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు గుండా జలంధర్‌రెడ్డి కూతురు. ఈ సందర్భంగా గుండా జలంధర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కూతురు ప్రథమ బహుమతిని సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కట్టంగూర్, జనవరి 29 (ప్రభాతవార్త)



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కట్టంగూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత యందు విద్యనభ్యసించిన 1983-88 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులంతా కలిసి తాము చదువుకున్న పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమ్మేళనంలో పూర్వ విద్యార్థులంతా సమావేశమయ్యారు. 30 ఏండ్ల క్రిందటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం గురువులను శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులు ఆనాటి ప్రధానోపాధ్యాయులు దశరథరెడ్డి, ఉపాధ్యాయులు రమాదేవి, సుజాత, కత్తుల శంకర్, విద్యాసాగర్, సత్యనారాయణరెడ్డి హాజరుకాగా పూర్వ విద్యార్థులు ఆదిమూల.

## మట్టిలో మాణిక్యాలను వెలికితీయడమే లక్ష్యం

డిండి, జనవరి 29 (ప్రభాతవార్త)

మట్టిలో మాణిక్యాలను వెలికితీయడమే లక్ష్యమని మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు వరికుప్పల శేఖర్ అన్నారు. ఈమేరకు ఆదివారం ఆయన డిండి మండలపరిధిలోని వీరబోయినపల్లి సమీపంలోని కిష్టంపల్లి గేటు వద్ద జరుగుతున్న క్రికెట్ పోటీలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ పోటీలను నిర్వహించి ప్రతిభ ఉన్నవారిని గుర్తించి వారిని ఉన్నతస్థాయికి తీసుకువెల్లడమే లక్ష్యమన్నారు. త్వరలోనే డివిజన్‌స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తామని, ముఖ్యఅతిథిగా ప్రముఖ క్రికెటర్ వి.వి.ఎస్.లక్ష్మణ్‌ను తీసుకువస్తామని వెల్లడించారు. క్రీడాకారులకు తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా డి.సురేష్, అధ్యక్షులుగా వరికుప్పల శేఖర్, ప్రధాన కార్యదర్శులుగా వరికుప్పల సైదులు, వరికుప్పల వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా వరికుప్పల రాజు, డి.వినోద్, వరికుప్పల మహేష్, కార్యనిర్వాహక సభ్యులుగా డి.హరీష్, డి.నవీన్, డి.శ్రీకాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అంగరంగ వైభవంగా కళ్యాణం

అర్వపల్లి, జనవరి 29, (ప్రభాతవార్త):



తిమ్మాపురం గ్రామ శివారులో అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో రథసప్తమి పురస్కరించుకొని ఉష పద్మిని ఛాయా సమేత శ్రీ నారాయణ స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు జనార్దన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ఉద్యోగుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

నకిరేకల్, జనవరి 29 (ప్రభాతవార్త)



జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలో పనిచేస్తున్న వివోఎల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయంలో ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. ఈమేరకు ఐకెపి,వివోఎల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సిలివేరు ప్రభాకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న సభ్యులు సంఘం జిల్లా అధ్యక్షురాలు సిలివేరు శోభారాణి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఐకెపిలో పనిచేస్తున్న వివోఎల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వారి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి మాద ధనలక్ష్మినగేష్‌గౌడ్, మండల బిఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, తారకమ్మ, సావిత్రి, లలిత, బాలకృష్ణ, బండి నాగమ్మ, గద్దపాటి నగేష్, సుజాత, రెహానాబేగం, లక్ష్మి, శ్రీలత, వనజ, శోభ, రాణి పాల్గొన్నారు.

## రంజాన్ తోఫాను పెంచాలని తహశీల్దార్‌కు వినతి

డిండి, జనవరి 29 (ప్రభాతవార్త)

రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం కుటుంబాలకు ఇచ్చే రంజాన్ తోఫానును మండలంలోని మైనార్టీలకు పెంచాలని కోరుతూ మండల కోఆప్షన్ సభ్యులు మహ్మద్ జహంగీర్ మండల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈమేరకు డిండి మత్స్య సహకార సంఘం చైర్మన్ మేకల సాయన్నతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ గతంలో తక్కువ మందికి ఇచ్చేవారని, ఇది సరిపోవడంలేదని మండల వ్యాప్తంగా 500మంది కుటుంబాలకు అందజేయాలని కోరారు.

## గౌడ జనహక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా మల్లయ్యగౌడ్

మోతె, జనవరి 29, (ప్రభాతవార్త):



గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా మోతె గ్రామానికి చెందిన నకరికంటి మల్లయ్యగౌడ్ ఎంపికయ్యారు. ఆదివారం నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన జిల్లా సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించి గీత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలని అన్నారు. చౌగాని శ్రీనివాస్‌గౌడ్, చిత్తలూరి విజయ్‌కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ కారింగుల శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు మామిడి సీతారాంగౌడ్, ప్రదాన కార్యదర్శి కేశని వెంకన్నగౌడ్, సర్వారం సొసైటి వైస్ చైర్మన్ పల్స్ మల్సూర్‌గౌడ్, జగన్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మోత్కూరు, (ప్రభాతవార్త) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారత జాగృతి యాదాద్రి జిల్లా యూత్ కన్వీనర్ సకినాల వివేక్ కోరారు. ఆదివారం మోత్కూరులో విలేకర్లతో మాట్లాడుతూ .. కంటి వెలుగు కార్యక్రమం దేశానికి వెలుగు లాంటిదని, సర్కారు వైద్యం వద్దు అనేరోజులు పోయి సర్కారు వైద్యమే కావాలనే విధంగా కేసిఆర్ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం చేపట్టిందని ఆయన తెలిపారు.

# తగ్గిన హుండీ ఆదాయం

### బ్రహ్మోత్సవాల హుండీ ఆదాయం 6 లక్షలు

నార్కట్‌పల్లి, జనవరి 29 (ప్రభాతవార్త)

అంగరంగ వైభవంగా నిర్వహించిన పార్వతీ జడలరామలింగేశ్వర స్వామి వార్ల కళ్యాణ ఉత్సవాలకు వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకలు 6,18,725 లక్షల రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.కాగా గత సంవత్సరం ఈ ఆదాయం రూ.10 లక్షల పైచిలుకు ఉండే కానీ ఈ సారి స్వామి వారి కళ్యాణ మండపం నిర్మాణం పూర్తి కకపో వడంతో కళ్యాణ టిక్కెట్లు విక్రయించలేదు. కళ్యాణోత్సవంలో పాల్గొనడానికి కొనుగోలు చేసే ఈ టిక్కెట్ల విలువ రూ.1000 ఉండేది, ప్రతి సంవత్సరం దాదాపు 2-3 వేల మంది ఈ టిక్కెట్లను కొనుగోలు చేసేవారు, దీంతో ఆదాయం భారీగా తగ్గింది.

## కనీస సౌకర్యాలు లేక భక్తుల ఇబ్బందులు

నార్కట్‌పల్లి, జనవరి 29 (ప్రభాతవార్త)

తెలంగాణ లోనే అతిపెద్ద శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీ పార్వతీజడల రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి కూడా అధిక సంఖ్యలో విచ్చేస్తున్న భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చెర్కుపల్లి శాంతి కుమార్ ఆరోపించారు.చెర్వుగట్టు క్షేత్ర ప్రాశస్త్యం పెరుగుతూ ఎంతో అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతున్నప్పటికీ దేవస్థానానికి అధిక మొత్తంలో ఆదాయం లభిస్తున్నా సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఆయన అన్నారు.

## విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

డిండి, జనవరి 29 (ప్రభాతవార్త)



విద్యుదాఘాతానికి గురై ఎద్దు మృత్యువాతకు గురైన సంఘటన మండలంలోని గోనకల్ శివారులో చోటు చేసుకుంది. ఇందుకు సంబం ధించి రైతు తుమ్మల తిరుప తిరెడ్డి అందించిన వివరాల ప్రకారం ఎద్దును మేత కోసం వదలగా ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెల్లడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది. ఈమేరకు ఎద్దు విలువ రూ.50వేలకు పైగా ఉంటుందని బాధిత రైతు కన్నీరు,మున్నీరుగా విలపిస్తూ చెప్పారు.

## టీయూడబ్ల్యూజే డివిజన్ అధ్యక్షులుగా ఆంజనేయులు యాదవ్ నియామకం

దేవరకొండ, జనవరి 29, (ప్రభాతవార్త):



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు దేవరకొండ డివిజన్ అధ్యక్షునిగా కొమ్మినేని ఆంజనేయులు యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎనుకొని నియా మక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు గుండ గోని జయశంకర్‌గౌడ్ అంద జేశారు. గత కొన్ని ఏళ్లుగా జర్న లిస్టుల సంక్షేమం కోసం అహర్నిశలుగా కృషి చేస్తు న్నందున వారి సేవలను గుర్తించి ఈ బాధ్యతలను జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ అప్పగించారు. ఈ సందర్భంగా నూతన డివిజన్ అధ్యక్షులు కొమ్మినేని ఆంజనేయులు యాదవ్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను వమ్ము చేయకుండా తమ వంతు బాధ్యత యుతంగా పని చేస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం క్రియాశీలకంగా పోరాడు తామన్నారు. తమ నియామకానికి కృషి చేసిన ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్‌గౌడ్, జిల్లా రాష్ట్ర నాయకులకు దేవరకొండ డివిజన్ జర్నలిస్టులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వీరి ఎంపిక పట్ల దేవరకొండ డివిజన్ జర్నలిస్టులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వీరి ఎంపిక పట్ల దేవరకొండ డివిజన్ జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

## పోటీ పరీక్షకు హాజరువుతున్న అభ్యర్థుకు స్క్రీనింగ్ టెస్ట్

### ఫోకస్ అకాడమి

నల్లగొండ కల్చరల్,29జనవరి,(ప్రభాతవార్త):



పట్టణంలోని ఎలిమినేటి మాధవరెడ్డి పోలీస్ ఆడిటోరియంలో గ్రూప్4 పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఫోకస్ అకాడమి ఆధ్వర్యంలో ఆదివారం స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు స్థానిక వార్డు కౌన్సిలర్ యామా దయాకర్, మాజి మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ దుబ్బ అశోక్ సుందర్, నల్లగొండ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులు అయితగాని స్వామి గౌడ్, దర్వేశిపురం రేణుక ఎల్లమ్మగుడి మాజి చెర్మన్ కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, రిటైర్డ్ వార్డెన్స్ సంఘం అధ్యక్షుడు పాదురి ఇంద్రసేనారెడ్డి, ప్రముఖ కవి మునాస వెంకన్న, ఏపిఎస్ అమరేంద్ర మోహన్, పిప రాంప్రసాద్,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం పట్టణ అధ్యక్షుడిగా ఎల్లబోయిన

తుంగతుర్తి, జనవరి 29, ప్రభాతవార్త:

తుంగతుర్తి మున్నూరుకాపు సంఘం పట్టణ కమిటీ అధ్యక్షుడిగా ఎల్లబోయిన బిక్షం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం



ఆద్వర్యంలో పట్టణ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అద్యక్షుడిగా ఎల్లబోయిన బిక్షం, గౌరవాధ్యక్షులుగా కాసం మల్ల య్య, కోల వెంకటరామ నర్సయ్య, షేరి సూర్యప్రకాష్, ఎల్లబోయిన అజయ్, రాజేంద్రప్రసాద్, ఉపా ధ్యాక్షులుగా గుజ్జ వేణు, పెదబోయిన అజయ్, పప్పుల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర నాగయ్య, కోశాది కారిగా గుజ్జ బాస్కర్, కార్యదర్శులుగా నెల్లురు ప్రకాశం, చెవ్వ వెంకటేశ్వర్లు, ఆకుల్ రమేష్, కోల నరేందర్‌తో పాటు మరో 15 మందిని కార్యవర్గ సబ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మేరకు అద్యక్షులు బిక్షం మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేయడంతో పాటు సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. త్వరలో తుంగతుర్తిలో మున్నూరు కాపు సంఘం భవనాన్ని ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తనని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## గౌడ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా సోమన్న

ఆత్మకూర్ఎస్, జనవరి 29, ప్రభాతవార్త:



గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా మండల పరిధిలోని నసీంపేట గ్రామానికి చెందిన దంతూరి సోమన్న ఎంపికయ్యారు. ఆదివారం నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన జిల్లా సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం ఆత్మకూర్ విలేకరులతో ఆయన మాట్లాడుతూ గౌడ గీత కార్మికులకు 5000 రూపాయలు ప్రతి గ్రామానికి 5 ఎకరాలు భూమిని ప్రభుత్వ కేటాయించాలన్నారు. చట్టసభల్లో 40 శాతం రిజర్వేషన్ కల్పించి గీత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు. చౌగాని శ్రీనివాస్‌గౌడ్ చిత్తలూరి విజయ్‌కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిక పట్ల మండల అద్యక్షులు జలగం మల్లేష్, ఆ సంఘం నాయకులు బిక్షంగౌడ్, ప్రవీన్‌గౌడ్, లింగయ్యగౌడ్, జానయ్య, వెంకటనర్సు, /శ్రీను, వెంకన్నలు హర్షం వ్యక్తం చేశారు.

## ఆహార అలవాట్లపై అవగాహన

### ఆరోగ్యభారతి

చింతపల్లి,29జనవరి,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని మాల్ వెంకటేశ్ నగర్‌లో గల పబ్బతి ఆంజనేయస్వామి మందిరంలో నేటి సమాజంలోని మానవుని ఆహార అలవాట్లపై ఆరోగ్యభారతి వారి ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు శ్రీరంగాచార్యులు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ అనార్యోగ బారిన పడకుండా ఉంటటానికి ఎలాంటి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలో వివరించారు. నేటి సమాజంలో సైన్స్ విజ్ఞానం పెరిగిపోతున్న దృష్ట్యా మానవుని ఆహారపు అలవాట్లుకూడా మారిపోతున్నాయని, దీంతో ఎఓంతో కాలం మనుగడ సాధించలేకపోతున్నారని , సమయ పాలన లేకుండా తీసుకునే ఆహార అలవాటులో మార్పులు చేర్పులతో మానవుడు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితులు ఎదురవుతున్నాయని తెలిపారు. శారీరక శ్రమతో పాటు ఆహార అలవాట్లను మార్చుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు భగద్గీత పుస్తకాలను పంపిణి చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవేంద్రానంద దాస్, రిటైర్డ్ ఉద్యోగి శ్యామ్ సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామశాఖల ఏర్పాటు

చింతపల్లి,29జనవరి,(ప్రభాతవార్త):

చింతపల్లి కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని



పలు గ్రామాలలో గ్రామశాఖలు ఏర్పాటు చేయడం జరిగింది. బోటిమీది తండా,పాలెం తండా,మాదనాపురం ,చాకలి శెరిపల్లిలలో గ్రామశాఖలు ఏర్పాటు చేశారు. బోటిమీది తండా గ్రామ శాఖ అధ్యక్షుడిగా నేనావత్ జవహర్,ప్రధాన కార్యదర్శిగా బానావత్ శ్రీకాంత్, కోశాధికారిగా నేనావత్ గోపాల్, పాలెం తండా గ్రామ శాఖ అధ్యక్షుడిగా సబావత్ శంకర్,,ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ నర్సింహ్మా,కోశాధికారిగా ఇస్లావత్ రెడ్డిని ఎన్నుకున్నారు. మదనాపురం గ్రామ శాఖ అధ్యక్షుడిగా మాదరగోని వెంకటయ్య,ప్రధాన కార్యదర్శిగా పడాల జంగయ్య, కోశాధికారిగా డెరెంగుల యాదగిరిని ఎన్నుకున్నారు. చాకలి శేరుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా బూడిద చినవెంకటయ్య,ప్రధాన కార్యదర్శిగా మద్దెల శ్రీను,కోశాధికారిగా బోలగోని యాదయ్యని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసారపు శ్రీను, జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, గడ్డం పురుషోత్తం రెడ్డి, అంగిరేకుల గోవర్ధన్, వెంకటయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ ఎల్.వెంకటయ్య, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ యాదవ్, మాజి జెడ్పిటిసి హరినాయక్, జంగిటి నరసింహ్మా,నల్ల సుదాకర్‌రెడ్డి, మాజి ఎంపిటిసి గుణమోని కొండల్ యాదవ్ పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు, ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ, జనవరి 29, ప్రభాతవార్త:



సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అబివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు, శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఏపల్లి మండలం నక్కలపెంట తండా సర్పంచ్ కేతావత్ రవీందర్, వార్డు సభ్యులు ముడవత్ బాలతో పాటు 30 మంది, బాలాజీ నగర్ గ్రామ ఉపసర్పంచ్ మెగావత్ కవితపాండు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. నియోజకవర్గంలో లక్ష 60 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం అని ఆయన తెలిపారు. రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని బరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బీఆర్ఎస్ పార్టీ ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపో యాయని తెలిపారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠదామం, డంపింగ్‌యార్డు, రైతు వేదికలను ప్రబుత్వం నిర్మిస్తున్నదని అన్నారు. గ్రామ పంచాయితీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నా మన్నారు. గ్రామాల్లో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళతో దర్శన మిస్తున్నా నయని పేర్కొన్నారు. అనేక గ్రామాల్లోనూ ఇంటింటికి మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందుతున్నదని అన్నారు. ప్రతీ పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని గుర్తుచేశారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే దృఢ సంకల్పంతో రైతుబంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కళ్యాణలక్ష్మీ, షాదీముభాకర్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రబుత్వం అందజే స్తున్నదని వివరించారు. వితం తువులు, ఒంటరి మహిళలు, దివ్యం గులు, వృద్ధులకు, బీడి కార్మి కులకు ప్రబుత్వం పెన్షన్ అంద జేస్తున్నదని అన్నారు. దశాబ్దాల భూవి వాదాలను తెరదించి భూయజ మానులకు హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రబుత్వం దరణీ పోర్టల్‌ను రూపొందించిందని తెలిపారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్తిక బరోసా కల్పిస్తున్నదని అన్నారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిక ప్రతీ కార్యకర్త, క్రమశిక్షణ నిబద్ధతతో దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధిలో బాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్‌రెడ్డి, అర్వపల్లి నర్సింహా, ఎంపీటీసీ పోరం అద్యక్షులు బన్సీలాల్, సర్పంచ్ నగేష్, జటవత్ స్వామినాయక్, గుండాల శ్రీనివాస్‌యాదవ్, కర్నాటి రవికుమార్, మద్దిమడు కర్ణయ్య, కేతావత్ జబ్బార్, రామవత్ కిషన్, బొడ్డుపల్లి కృష్ణ, రహిమ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం

గుండాల ప్రభాతవార్త:

గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో చనిపోయిన దాయరాముల కుటుంబానికి ఆదివారం ఆలేరు మార్కెట్ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మారాటి బీరప్ప మాట్లాడుతూ.. ఆపద కాలంలో నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి పడాల శ్రీనివాస్ ముందుకు రావడం అభినందనీయమని కొనియడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ బీజేవైఎం కోకన్వీనర్ విజయ్‌రెడ్డి, నాయకులు దివాకర్‌రెడ్డి, యాదిరెడ్డి వల్లందాస్, ప్రభాకర్, మహంకాళి రమేష్, శ్రీశైలం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సుకు ఎంపికైన చిట్యాల పరిశోధకులు

చిట్యాల రూరల్, జనవరి 28 (ప్రభాతవార్త





ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, భారతీయ భాషా సంస్థ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ప్రాచీన తెలుగు సాహిత్యం, చారిత్ర, సామాజిక, సాంస్కృతిక దృక్పథాలు అనే అంశంపై ఫిబ్రవరి 2, 3, 4 తేదీలలో మూడు రోజుల పాటు రాజమండ్రిలో నిర్వహించనున్న జాతీయ సదస్సుకు చిట్యాల మండలానికి చెందిన పరిశోధకులు డాక్టర్ మండల స్వామి, సాగర్ల సత్తయ్యలు ఎంపికయ్యారు. మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు డాక్టర్ మండల స్వామి నల్లగొండ జిల్లా గ్రామనామాలు అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ సదస్సులో ప్రాచీన గ్రామనామాలు చారిత్రక, సాంస్కృతిక, సామాజిక దృక్పథం అనే అంశంపై పత్ర సమర్పణ చేయనున్నారు. అలాగే మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన తెలుగు భాషోపాధ్యాయుడు, పాఠ్య పుస్తక రచయిత సాగర్ల సత్తయ్య ఈ సదస్సులో శివకవులు – చారిత్రక, సాంస్కృతిక, సామాజిక దృక్పథం అనే అంశంపై పత్ర సమర్పణ చేయనున్నారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ సదస్సుకు మండలానికి చెందిన పరిశోధకులు ఎంపిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## శివ మాలధారులకు అన్నదానం

శాలిగౌరారం, జనవరి 28 (ప్రభాతవార్త



రథసప్తమిని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వరస్వామి ఆలయంలో శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 40 మంది శివ మాలధారులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాత లయన్స్ క్లబ్ సంయుక్త కార్యదర్శి వీర్లపాటి సత్యనారాయణ – సువర్ణ దంపతులు, క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుడిగె శ్రీనివాసులు, దునక వెంకన్న, సభ్యులు దామెర్ల శ్రీనివాస్, వావిలాల రామలింగయ్యశర్మ, బొడ్డు నగేష్, వడ్లకొండ భిక్షం, మురారిశెట్టి కరుణాకర్, ఆలయ పూజారి దావవరం నవీన్‌శర్మ, ఉపసర్పంచ్ గోదల సురేష్‌రెడ్డి, శివ స్వాములు పాల్గొన్నారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు

నాంపల్లి, జనవరి 28 (ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ భక్తమార్కండేయ శివాలయం నందు రథసప్తమి సందర్భంగా మూలవిరాట్‌లకు అభిషేక ం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం 800 మంది భక్తులకు తిరందాస్ కృష్ణయ్య సహకారంతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి కర్నాటి పెద్ద పాపయ్య, ఆలయ కమిటీ వ్యవస్థాపక కమిటీ సభ్యులు నక్క భువనేశ్వర్, పిల్లలమర్రి రంగయ్య, గుర్రం వెంకటేశం, గోలి కృష్ణ, కర్నాటి శ్రీహరి, నక్క విద్యాసాగర్, కర్నాటి విజయ్, గుర్రం గణేష్, మధు, మల్లేష్, భక్తులు పాల్గొన్నారు.

## పరిశ్రమల ఎదుట అద్దం పట్టిన ముందుచూపు

చిట్యాల రూరల్, జనవరి 28 (ప్రభాతవార్త





రోడ్లపై ప్రమాదాలు నివారించడానికి వేగ నిరోధకాలు, సూచికలు ఏర్పాటు చేస్తుంటారు. ఇందుకు భిన్నంగా మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులోని దొడ్ల డెయిరీ పరిశ్రమ ఎదురుగా, వెలిమినేడు శివారులో పిట్టంపల్లికి వెళ్లే దారిలోని హిండిస్ ల్యాబ్ ఎదురుగా ఏర్పాటు చేసిన కాన్‌కేవ్(పుటాకార దర్పణం) మిర్రర్ ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు. ఈ పరిశ్రమలకు అధిక సంఖ్యలో వాహనాల రాకపోకలు ఉంటాయి. అయితే హిండిస్ ల్యాబ్ ఎదుట పిట్టంపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో సుమారు పదుల సంఖ్యలో పరిశ్రమలు ఉన్నాయి. గుండ్రాంపల్లిలోని దొడ్ల డెయిరీ పరిశ్రమ ముందే జాతీయ రహదారి ఉంది. వాహనాలకు బయటకు వచ్చే క్రమంలో రోడ్డుపై నుండి వెళ్లే వాహనాలు ఒక్కసారిగా ఎదురవుతున్నాయి. దీంతో ఎదురెదురుగా ఢీకొంటున్నాయి. దీంతో ఎదురెదురుగా ఢీకొంటున్నాయి. ప్రమాదాలు చోటుచేసుకోకుండా నివారణ చర్యలో భాగంగా కాన్‌కేవ్ మిర్రర్‌ను ఆయా పరిశ్రమల యాజమాన్యాలు ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచింది. పెద్ద సైజు అద్దంలో ఎదురుగా వచ్చేవి కనిపిస్తుండడంతో ప్రమాదాలు తప్పుతున్నాయి.

## భక్తిశ్రద్ధలతో రథసప్తమి వేడుకలు

నడిగూడెం, జనవరి 28 (ప్రభాతవార్త

ప్రజలు రథసప్తమి వేడుకలను ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సూర్యుడు పుట్టిన రోజును రథసప్తమిగా నిర్వహిస్తారు. మాఘమాసంలో వచ్చే శుద్ధ సప్తమి రోజున ఈ వేడుకలు జరుగుతాయి. రథసప్తమి రోజు నుండి సూర్యుడి గమనం మారుతుంది. ఉత్తరాయనంలోకి సూర్యుడు ఏడు గుర్రాలు కలిగిన బంగారు రథంతో అడుగిడుతాడు. రానున్న ఆరు మాసాలు ఉత్తరాయన పుణ్యకాలంగా పరిగణిస్తారు. భక్తులు వేకువజామున తలంటుస్నానాలు ఆచరించి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తే గత జన్మలో చేసిన పాపాలు తొలగిపోతాయనేది భక్తుల ప్రగాఢ నమ్మకం. జిల్లేడు ఆకులతో తలంటుస్నానాలు చేసి భక్తిపారవశ్యాన్ని చాటుకున్నారు. జిల్లుడు ఆకులతో స్నానం చేస్తే ఏడు జన్మల్లో చేసిన పాపాలు తొలగిపోతాయంటారు. భక్తులు సూర్య భగవానుడిని ప్రసన్నం చేసుకున్నారు. ఆలయాల్లో చేపట్టిన అభిషేకాల్లో పాల్గొన్నారు. దానాలు, ధర్మాలు చేశారు. ఆవు నెయ్యితో దీపాన్ని వెలిగించి సూర్యుడికి పువ్వులు, అగరబత్తీలు, కర్పూరంతో పూజలు నిర్వహించారు. ఉపవాస దీక్షలు ఆచరించారు. రథసప్తమి రోజు సూర్యదేవుడు తన శక్తివంతమైన కిరణాలతో ప్రపంచ వ్యాప్తంగా కరుణా కటాక్ష వీక్షణాలు ప్రసరింపజేస్తారని భక్తుల నమ్మకం. ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో అభిషేకాల్లో పాల్గొని సూర్యభగవానుడి కృపకు పాత్రులయ్యారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది.

## వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో రథసప్తమి

నేరేడుచర్లటౌన్ జనవరి 28 (ప్రభాతవార్త

మాఘమాసం శుక్లపక్షమి సప్తమిరోజు సూర్యభగవానుడు అవతరించిన రోజు రథసప్తమి సందర్భంగా నేరేడుచర్లలో వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయసిద్ధంగా వైభవంగా జరుపుకున్నారు. ఆవుపేడతో తయారు చేసిన పిడకలతో కట్టెల పొయ్యిపై ఇత్తడి పాత్రను ఉంచి ఆవుపాలు, బెల్లం, బియ్యం తదితరాలతో సూర్యభగవానుడికి నైవేద్యం సమర్పించి విష్ణుసహస్రనామపారాయణం చేసి పలువురు ముత్తయిదువలకు వాయినం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితాక్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గరిణె అరుణ, వనితా క్లబ్ అధ్యక్షురాలు వీరవెల్లి శ్రీలత, కార్యదర్శి పాలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగా భాగ్యలక్ష్మి, పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, వనితా క్లబ్‌సభ్యులు లకుమారపు సువర్ణ, వెంపటి కరుణ, గరిణె రాధిక, సింగిరికొండ ఇందిర, పాలిశెట్టి పద్మ తదితరులు పాల్గొన్నారు.



## క్యాలెండర్ ఆవిష్కరణ

మర్రిగూడ, జనవరి 28 (ప్రభాతవార్త



స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీసం సుందర్, జిల్లా ప్రచార కార్యదర్శి బకరం అశోక్, బండి కిషోర్, పాండు, పాషా, వినోద్, రాంబాబు, హుస్సేన్, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురి పరామర్శ

చిట్యాల, జనవరి 28 (ప్రభాతవార్త

పట్టణంలోని 11వ వార్డుకు చెందిన సిలివేరు పార్వతమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్, వార్డు కౌన్సిలర్ గోధుమగడ్డ పద్మ జలంధర్‌రెడ్డి, లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, దాసరి నరసింహ, అమరోజు బుచ్చయ్య, మన్యం దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివుని ధర్మకర్తలకు దరఖాస్తులు

మేళ్లచెరువు జనవరి 28 (ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభు లింగేశ్వర స్వామివారి ఆలయంలో శనివారం జరిగిన మహాశివరాత్రి తిరునాళ జాతర ఏర్పాట్ల సమావేశంలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జులకొండారెడ్డి మాట్లాడుతూ స్వయంభు శివుని దేవాలయ అభివృద్ధికి భక్తి శ్రద్ధలతో సేవ చేసే ఆసక్తి గలవారు ధర్మకర్తల మండలిలో ఎంపిక చేసే కార్యక్రమానికి వెంటనే దైవభక్తి కలవారు దరఖాస్తులు అందజేయాలని కోరారు. దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ నల్లగొండకు గానీ లేదా దేవాదాయశాఖ కమీషనర్ కార్యాలయం, హైద్రాబాద్‌నకుఫిబ్రవరి 7వ తేదీలోపులో ధర్మకర్తల నియామకానికి దరఖాస్తులు అందాలని కోరారు. లక్షలాది మంది పాల్గొనే ఐదురోజుల తిరునాళ్ల జాతరను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి తోపాటు తిరునాళ్ల జాతర కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ శిక్షణ తరగతుల కరపత్రాల విడుదల

దామరచర్ల జనవరి 28 (ప్రభాతవార్త



ఈనెల 30 నుండి మూడు రోజులపాటు ఎస్ఎఫ్ఐ విద్యార్థిసంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను శనివారం దామరచర్ల మండలకేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను కార్పోరేట్ వ్యవస్థకు దారాదత్తం చేస్తూ పేదలకు దూరం చేసేలా వ్యవహరిస్తున్నాయని, విద్యార్థులలో రాజకీయ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఏర్పాటు చేయనున్న శిక్షణ తరగతులను దామరచర్ల మండలకేంద్రంలో మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు దీరావత్ శ్రీనునాయక్, మండల కార్యదర్శి వీరన్న, నరేష్, తరుణ్, మేఘన, కళ్యాణి, కవిత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు, పట్టణాలకు పారిశుద్ధ్య కార్మికులే ఆరోగ్యకర్తలు

**- పారిశుద్ధ్య కార్మికులకు పాదపూజ, పాదాభివందనం**

**- నూతన వస్త్రాలను బహుకరించిన దేవరశెట్టి వెంకటేశ్వర్లు దంపతులు**

నేరేడుచర్లటౌన్ జనవరి 28 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీలో పని చేస్తున్న 30మంది పారిశుద్ధ్య కార్మికులకు సూర్య భగవానుడి జయంతి రథసప్తమిసందర్భంగా దిర్శించర్ల సాయిస్థూపం వ్యవస్థాపకులు దేవరశెట్టి వెంకటేశ్వర్లు కళావతి దంపతులు శనివారం నేరేడుచర్లలోని ఆయన స్వగృహంలో పన్నీరుతో పాదపూజ, పాదాభివందనం చేసి నూతన వస్త్రాలను బహుకరించి సముచితంగా సన్మానించి అగ్రతాంబూలం పట్టారు. ఈ సందర్భంగా దేవరశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాలకు, పట్టణాలకు పారిశుద్ధ్య కార్మికులే ఆరోగ్యకర్తలని అనా ్నరు. సూర్యోదయం కాకముందే ప్రతి పట్టణంలో, ప్రతి గ్రామాలలోని అన్ని ప్రాంతాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రతి ఒక ్కరు గుర్తించి గౌరవించాలని కోరారు. అనంతరం నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్ చల్లా శ్రీలతరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ కొణతం చినవెంకటరెడ్డి, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ నేడు దేవరశెట్టి వెంకన్న దంపతులు పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి పాదపూజ, పాదాభివందనం, నూతన వస్త్రాలను బహుకరించి ఘనంగా సన్మానించడం పారిశుద్ధ్య కార్మికులకు సమాజంలో గౌరవం పెంపొందుతుందని పేర్కొన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన దేవరశెట్టి వెంకటేశ్వర్లు కళావతిలను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో కౌన్సిలర్లు అలక సరిత, బచ్చ లకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య, వేమూరి నాగవేణి నారాయణ, అమరవరపు లలిత భరత్, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయులు, బెట్టెతండా సర్పంచ్ మాలోతు మోతీలాల్ నాయక్, సిపిఎం నాయకులు శ్రీనివాసరావు, పొట్టుమూర్తి సుబ్బారావు, పాల్వాయి గోపాలకృష్ణ, ఊట్కూరి నటరాజ్, మున్సిపాల్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హీరో సుమన్ చేతుల మీదుగా టిఆర్ఆర్టీసి క్యాలెండర్ ఆవిష్కరణ

తిరుమలగిరి జనవరి 28 ప్రభాతవార్త

ప్రముఖ సినీ హీరో తల్వార్ సుమన్ చేతుల మీదుగా టిఎస్ ఆర్టీసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటి కా ్యలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిఎస్ ఆర్టీసి ఉద్యోగులు, అధికారులు ప్రభుత్వం సమన్వయంతో ముందుకు నడుస్తుందన్నారు. సమన్వయంతో పని చేయడం వలన ఆర్టీసి లాభాలవైపు పని చేస్తుందన్నారు. టిఎస్ ఆర్టీసి ఉద్యోగులు సంస్థ అభు ్యన్నతికి ఎనలేని కృషి చేస్తున్నందుకు ఉద్యోగులపట్ల ప్రభుత్వం కూ డా మానవీయకోణంలో పరిష్కర మార్గాలు చూడాలన్నారు. టిఎస్ఆర్టీసి మరొక అద్భుతమైన కార్యక్రమాన్ని ప్రజల ముందుకు తెచ్చిందని, కార్గోద్వారా సేవలందిస్తూ సులువైన మార ్గం ద్వారా వినియోగదారులు లబ్దిపొందు పొందు తున్నారని తెలిపారు. టిఎస్ ఆర్టీసి ఎంప్లాయిస్ వేల్ఫేర్ సొసైటికి నేను గౌరవ అధ్యక్షుడిగా ఉండటం ఎంతో గర్వంగా ఉందన్నారు. కార్గో ద్వారా సేవలందిస్తున్నందుకు ఆర్టీసి ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఎస్ ఆర్టీసి రాష్ట్ర అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, సహాయ కార్యదర్శి ముత్తినేని హనుమంతు, ప్రచార కార్యదర్శి కామగాని యలమంద, సినీ నిర్మాత చందన్‌గౌడ్, గౌడ విద్యార్థిసంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకపురి శ్రీకాంత్‌గౌడ్, ఆ లకుంట్ల ఎల్లయ్య, పద్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

తిరుమలగిరి జనవరి 28 ప్రభాతవార్త



రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్‌రాజన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నాయకుడు, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపైచట్టపరమైన చర్యలు తీసుకొని మహిళ లోకానికి న్యాయం చేయాలని బిజెపి రాష్ట్ర కార ్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ కడియం రామచంద్రయ్య డిమాండ్ చేశారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ నాయకులకు అవగాహన లేకుండా, రాజ్యాంగంపట్ల గౌరవం లేకుండా మహిళలు అని చూడకుండా మహిళ సమాజాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని వారి వ్యాఖ్యలు అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారని వారు ఆరోపించారు. రాజ్యాంగం పట్ల విశ్వాసంలేకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడుతారన్నారు. గవర్నర్ మహిళ అని చూడకుండా జుగుప్సకరమైన వ్యాఖ్యలు చేసిన కౌశిక్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్ట్ చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. వెంటనే బిఆర్ఎస్ నాయకులు మహిళ లోకానికి క్షమాపణ చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తఆందోళన బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చేపడతామన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి నాయకులు అబయ్య, మేడ బోయిన యాదగిరి, వై.దీన్‌దయాల్, గౌరి శ్రీనివాస్, రాజు, మలా ్లరెడ్డి, చొల్లేటి నరేష్, వేల్పుల బంగారుస్వామి, ఆకులవీరయ ్య, కొండా సోమయ ్య, దేవరాజు, సుభాష్‌రెడ్డి, మల్లయ ్య తదితరులు పాల్గొన్నారు.

# షిర్డీ సాయిబాబా గుడిలో రథ సప్తమి వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 28 ప్రభాతవార్త

పట్టణంలోని షిర్డ సాయిబాబా మందిరంలో శనివారం రథసప్తమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఆదిత్యహృదయ పారాయణం, 11 సార్లు విష్ణుసహస్రనామం మహిళలచే పారాయణం, నిర్వహి ంచారు. హనుమకుమార్‌శాస్త్రి ఆధ్వర్యంలో పారాయణ పూజా కార్యక్రమాలు, తదుపరి స్వామివారికి మహానివేదన చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో సాయిబాబా కమిటి అధ్యక్షుడు త్రిపురమళ్ల అంజయ్య, సెక్రటరీ ఒరుగంటి నాగేశ్వరరావు, కోశాధికారి తొడుపునూరి శ్వేత, కుక్కడపు రామ్మోహన్, కోటా నాగేశ్వరరావు, సీతారాం, నాగలక్ష్మి ్మ, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, విజయ, సుజాత, లీలావతి, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# యువత క్రీడలలో రాణించాలి

**- డిసిఎంఎస్ వైస్ చైర్మన్ డి.నారాయణరెడ్డి**

దామరచర్ల జనవరి 28 ప్రభాతవార్త



యువతరం చదువుతోపాటు క్రీడలలో కూడా ప్రతిభ చూపాలని డిసిఎంఎస్ ఉమ్మడి జిల్లాల వైస్ చైర్మన్ దుర ్గంపూడి నారాయణరెడ్డి అన్నారు. శనివారం సాత్‌తండాకు చెందిన విఘ్నేశ్వర యూత్ కమిటి సభ్యులకు క్రికెట్ కిట్‌ను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడలలో పాల్గొనడం వలన శారీరకంగా, మానసికంగా ధృఢంగా అవుతారని పోటీతత్వం వలన ఐకమత్యం పెరుగుతుందని అన్నారు. ప్రతిభ గల యువకులను ప్రోత్సహించడంలో తాను ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, దత్తునాయక్, చందు, రంగా, హనుమ, సాగర్,పాండు తదితరులున్నారు.

# అంశాలస్వామి మరణం విచారకరం

**- సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు ధనుంజయనాయుడు**

నేరేడుచర్లటౌన్ జనవరి 28 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా మర్రిగూడెం మండల ం శివన్నగూడెం గ్రామానికి చెందిన ఫ్లోరోసిస్ వ్యతిరేక ఉద్యమకారుడు అంశాలసా ్వమి మృతి విచారకరమని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు శనివారం సంతా పం వ్యక్తం చేశారు. శు క్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై నుండి కిందపడి తీవ్రమైన గాయమై మృతి చెందటం పట్ల కుటుంబ సభు ్యలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గడిచిన 75 సంవత్సరాల కాలంలో నల్లగొండ జిల్లా ప్రజ లు ఫ్లొరైడ్ భూతంతో అనేక అవస్థలకు గురయ్యారని,మునుగోడు, దేవరకొండ, పిఏపల్లి, చింతపల్లి, మర్రిగూడ ప్రాంతాలలో ఫ్లొరైడ్ సమస ్యతో ప్రజలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు తీవ్ర అవస్థలకు గురయ్యారని ఈ తరుణంలో నల్లగొండ జిల్లాకు తాగు, సాగు నీరందించాలని చేపట్టిన ఉద్యమంలో అంశాలసా ్వమి క్రియాశీలక పాత్ర పోషించాడని కొనియాడారు. ప్రభుత్వం ఆయన అంత్యక్రియలు అధికార లాంఛనాలతో నిర్వహించి కుటుంబసభ్యులకు రూ. 50లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరారు.

# 50 కేజీల బియ్యం అందజేత

హుజూర్‌నగర్ జనవరి 28 ప్రభాతవార్త



పట్టణంలోని 24వ వార్డు సీతారాంనగర్‌లో ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు భవనం మీదనుండి కిందపడి గాయపడ్డ తమి ్మశెట్టి నర్సింహకు శనివారం పట్టణ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు తండు సాయిరాంగౌడ్ 50 కేజీల బియ్యాన్ని అందించి ఆ కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టె రాము యాద ్వ్, తండు శ్రీనివాస్‌గౌడ్, నరేష్‌యాదవ్, మూసి కృష్ణ, సీతయ్య, నాగెళ్ల కిరణ్, ఆవుల సాయి, సత్యనారాయణ, గోపి, శివ, చరణ్, సతీష్ పాల్గొన్నారు.

# అండర్ 25 క్రికెట్ మ్యాచ్‌కు హుజూర్‌నగర్ యువకుడు ఎంపిక

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 28 ప్రబాతవార్త

జాతీయస్థాయిలో జరుగుతున్న అండర్ 25 క్రికెట్ మా ్యచ్‌కు హైద్రాబాద్ జట్టు నుండి సూర్యపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన ఆల్‌రౌండర్ యలక అవినాష్‌గౌడ్ ఎంపికయ్యారు. జనవరి 1నుండి జరుగుతున్న జాతీయ స్థాయిక్రికెట్‌లో ఆదివారం నాగాలాండ్‌తో జరుగుతున్న మూడవ మ్యాచ్‌లో అవినాష్‌గౌడ్ హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైద్రాబాద్ జట్టుకు ఆడనున్నారు. అవినాష్ హుజూర్‌నగర్ ప్రియదర్శినీ కళాశాలలో బికామ్ కంప్యూటర్స్ చదువుతున్నాడు. అవినాష్ అండర్-25 క్రికెట్ మ్యాచ్‌కు ఎంపిక కావడం పట్ల ప్రియదర్శినీ విద్యాసంస్థల చైర్మన్ పశ్య శ్రీనివాసరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ మిట్టపల్లి రవీందర్‌గౌడ్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు యలక సైదులు అరుణ హర్షం వ్యక్తం చేశారు.

# రూ.50వేలు విరాళం ప్రకటించిన బీర్ల

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలంలోని రఘు నాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ ఆదివారం 173వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజల సమక్షంలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష పిసిసి ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య దీక్షకి పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతూ.. తనవంతుగా దీక్షకి ఆర్థిక సహాయంగా రూ.50వేలు ప్రకటించారు. ఆయనకి జెఏసీ ధన్యవాదాలు తెలిపారు. దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ.. రఘు నాథపురం గ్రామాన్ని నూతన మండలం ఏర్పాటుకు కృషి చేస్తామని, గతంలో అతితక్కువ గ్రామాలతో నూతన మండల ఏర్పాటు చేసిన ప్రభుత్వం మొన్నటికి మొన్న భూపాల్‌పల్లి జిల్లాలో కేవలం ఎనిమిది గ్రామాలతో నూతనంగా మండలం ఏర్పాటు చేసి గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం రఘునాథపురం గ్రామాచుట్టూ సుమారు పన్నెండు గ్రామాలతో నూతన మండలం ఏర్పాటు చేసుకుని విధంగా కావలసిన సౌకర్యాలు సరిపడు జానాభా భూములు భవనాలు వసతులు ఉన్నప్పటి నూతన మండలం ఏర్పాటులో జాప్యం జరుగుతోందన్నారు. ప్రభుత్వం ప్రకటనలో నిర్లక్ష్యంగా వైఖరి సరికాదు అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ తనవంతుగా కాంగ్రెస్ పార్టీ దీక్షకి పూర్తి మద్దత్తుగా ఉంటుంది, కాంగ్రెస్ పార్టీ




మ్యానిఫోస్టులో నూతన మండలం ఏర్పాటు డిమాండ్‌గా చేర్పిస్తానన్నారు. నూతన మండలం ఏర్పాటు దిశగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుంది అని జెఏసికి అండగా నిలుస్తామని మద్దతు తెలుపుతూ దీక్షకి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, ఆలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరీరాజు వేంకన్న, రాజాపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నేమిల మహేందర్ గౌడ్, తెలంగాణ బిసి సంఘం నాయకులు జూకంటి ప్రవిన్, దూదివేంకటపురం గ్రామ నివాసులు చిమ్మి సత్యనారాయణ, చల్లురు గ్రామ నివాసులు బొంతసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బీర్ల సాయం



**రాజాపేట ప్రభాతవార్త:** మండలం దూది వెంకటపురం గ్రామంలో భీమగాని ఆంజనేయులు ప్రమాదానికి గురికాగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఆదివారం పరామర్శించి ఆర్థిక సహకారం అందించారు. ఎర్రోళ్ల ప్రశాంత్ మృతి చెందగా కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహకారం అందించి ముగ్గురు ఆడపిల్లల చదువులకు సహకారం అందిస్తానని తెలిపారు. ఆదివారం గ్రామంలో ఎస్సీ వాడలో పోచమ్మ గుడి పున: నిర్మాణానికి సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బురిగె పెంటయ్య, ఎర్రోళ్ల బాబు, ఎంపీటీసీ బొంత సుధాకర్, చిమ్మి సత్యనారాయణ, ఇంజ నరేష్, రంగాంజనేయులు, ఎండి.అబ్దుల్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఒగ్గల్ బిక్షపతి శీలం జగన్మోహన్‌రెడ్డి, సాయిమల్లు, యాదగిరి, యాదయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల నాగేశ్వరరావు సంతాప సభ



**అడ్డగూడూరు ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారుడు, కవి, గాయకుడు, పల్లె సుద్దుల గురువు, కోటమర్తి ముద్దబిడ్డ మండల నాగేశ్వరరావు ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సంతాప సభలో సిపిఎం యాదాద్రి జిల్లా కార్యదర్శి దాసరి పాండు పాల్గొని కామ్రేడ్ నాగేశ్వరరావు చిత్రపటానికి జోహార్లు అర్పించిన అనంతరం మాట్లాడుతూ.. నాగేశ్వరరావు మరణం పార్టీకి, ప్రజా నాట్యమండలి కళాబృందానికి తీరని లోటని చిన్నతనం నుండే అభ్యుదయ భావజాలంతో పటిష్టన ఎర్రజెండాను విడవకుండా తన తండ్రి తెలంగాణ సాయుధ పోరాట స్వతంత్ర సమరయోధుడు మండల నారాయణ అడుగుజాడల్లో నడుస్తూ కడదాకా కమ్యూనిస్టుగా బతికాడు. మన మధ్యలో లేకపోవడం కళారంగానికి కాకుండా సమాజానికి ఎంతో అవ సరం ఉండనని నాగన్న ఆశయాల సాధన దిశగా జిల్లా పార్టీ మండల పార్టీ నాయకత్వం పనిచేస్తుందని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తోటి కళాకారులు గిలక త్తుల రమేష్ గౌడ్, నాగేశ్వరరావు మధుర స్మృతులను గుర్తు చేస్తూ పాటలు ఆవిష్క రించారు. ప్రజానాట్య మండలి కళాకారులు భూర్గుల ప్రభాకర్, సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్, పేరాల యాదగిరి, ఎర్ర అనుదీప్, అవిలమల్లు, చిత్తలూరి కృష్ణ, నాగార్జున్, కళాశ్రీ ప్రవీణ్ నివాళులర్పించారు. అదేవిధంగా అడ్డగూడూరు మండల రైతు సహకార సంఘం పిఎసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు హాజరై నాగేశ్వరరావు చిత్రపటానికి పూల మాలవేసి జోహార్లు అర్పించారు. ఆయనతోపాటు బిఆర్ఎస్ నాయకులు కోటేశ్వరరావు, లతీఫ్, సందీప్, ఎల్లయ్య, నాగేష్, సత్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు యువత ప్రాధాన్యత ఇవ్వాలి



**వలిగొండ ప్రభాతవార్త:** క్రీడలకు యువత ప్రాధాన్యత ఇచ్చి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రామన్నపేట సీఐ మోతీరాం సూచించారు. ఆదివారం ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎద్దులగూడెంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఏజెఆర్ ఫౌండేషన్ యువత చదు అలవాట్లకు బానిసలు కాకుండా క్రీడాలపై దృష్టి సాధించేందుకు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డిని అభినందించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. ఏజెఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఇకా నుంచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సేవా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ పెండ్యాల ప్రభాకర్, వనగంటి రమేష్, జాంగీర్, బండారు నరేష్, సావా వెంకటేరెడ్డి, పాండురంగారెడ్డి, మణితీరెడ్డి, యానాల మోహన్‌రెడ్డి, ఎస్‌కే.ఇబ్రహీం, నాగరాజు, మధు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం

**తుర్కపల్లి ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఆదివారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణోత్సవమును ఆలయ నిర్వహకులు గంధం వీరమల్లప్ప, హరిశంకర్‌లు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం పుణ్యా వాచనం, సంకల్పం, రుద్రాభిషేకం, సహస్రనామ పూజ, గంగా పూజ, రాత్రికి ఒగ్గు కథను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈనెల 30న మహా నైవేద్యం, అగ్నిగుండం, బండ్ల బోనాలు, 31న ఒగ్గు కథ, నాగవలి, బలిచట తిరుగుట, ఫిబ్రవరి 1న ఆవామృతం, చక్ర తీర్థం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల, జెడ్పి వైస్ చైర్మన్ బిక్కు నాయక్, వైస్ ఎంపీపీ మహాదేవుని



శ్రీనివాస్, సర్పంచ్ యాట పోచమని, టిఆర్ఎస్ యువ నాయకుడు గట్టు తేజస్వీ, నిఖిల్, గంధం నాగరాజు, పాల్గొన్నారు.


## మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం



**గుండాల ప్రభాతవార్త:** గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో చనిపోయిన దాయరాముల కుటుంబానికి ఆదివారం ఆలేరు మార్కెట్ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మారాటి బీరప్ప నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి పడాల శ్రీనివాస్ ముందుకు రావడం అభినందనీయమని కొనియడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ బీజేవైఎం కోకన్వీనర్ విజయ్‌రెడ్డి, నాయకులు దివాకర్‌రెడ్డి, యాదిరెడ్డి వల్లందాస్, ప్రభాకర్, మహంకాళి రమేష్, శ్రీశైలం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# పాతగుట్టలో పరమ దినోత్సవం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహాస్వామి వారి క్షేత్రం పాతగుట్టలో అధ్యయనోత్సవాల్లో భాగంగా ఆదివారం మూడో రోజు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గీత ఆలయ, ఏఈవో గజవెల్లి రమేష్ బాబు, ఇతర అర్చకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డి రావుల పాలనకు చరమగీతం పాడదాం

**: డిఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు డా. విశారదన్ మహారాజ్**

*పెన్‌పహాడ్, జనవరి 29, ప్రభాతవార్త:*

తెలంగాణలో రెడ్డి, వెలను దొరరావుల పాలనకు చరమగీతం పాడదామని డిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. శనివారం రాత్రి సింగారెడ్డిపాలెం, పెన్‌పహాడ్ మండల కేంద్రానికి పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేరుకున్న సందర్భంగా డిఎస్పీ జెండా, శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 శాతం లేని అగ్రకుల దొరల రాజ్యాన్ని దింపి 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీల, రాజ్యాన్ని నిర్మించేందుకే ఈ స్వరాజ్య పాదయాత్ర అని అన్నారు. పేద వర్గాలు వారి ఓట్లను అమ్ముకోవద్దని ఓట్లను అమ్ముకోవడం మహాపాపమని తెలిపారు. మన ఓట్లతో మన ప్రభుత్వాన్ని స్థాపించుకుందామన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీలైన సబ్బండ కులాల వారందరం స్వరాజ్యాన్ని సాధించేందుకు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వరాజ్య పాదయాత్ర ఇన్చార్జి లక్ష్మణ్, డిఎస్పీ జిల్లా కన్వీనర్ కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కొండమీద శ్రీనివాస్, మహారాజ్ డిఎస్పీ మండల అధ్యక్షులు సురపల్లి సైదులు, మహారాజ్, డిబిఎస్‌యు జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాస్, మాదిగ జర్నలిస్టుల పోరం జిల్లా అధ్యక్షులు ఒగ్గు సోమన్న, డిఎస్పీ మండల కమిటీ సభ్యులు ఒగ్గు రాజు, ఒగ్గు కిరణ్‌కుమార్, రాంబాబు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# యాదవ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**....ఆవిష్కరించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే భగత్‌కుమార్**

*నల్లగొండ కల్చరల్,29జనవరి,ప్రభాతవార్త:*

యాదవ ఉద్యోగులతోపాటు యాదవులంతా ఐక్యతతో మెలిగి హక్కుల సాధన కోసం కృషి చేయాలని నాగార్జున సాగర్ శాసన సభ్యులు నోముల భగత్ అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో యాదవ ఉద్యోగుల సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం యాదవుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు.ఉద్యోగులకు సంబంధించిన తన దృష్టికి వచ్చిన ఏ సమస్య ఐనా తాను పరిష్కరిస్తానని తెలిపారు. యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తరాల పరమేశ్ యాదవ్ అధ్యక్షతన జరిగి ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ కొట్టె ఏడుకొండలు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్ కుమార్ యాదవ్, యాదవసంఘం అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్‌యాదవ్,ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, పల్లెబోయిన కాశీరాములు యాదవ్:, పిల్లి రామరాజు యాదవ్,వెంకన్నయాదవ్, సుదాకర్‌యాదవ్,ఎల్లయ్యాదవ్, మల్లయ్య యాదవ్, వెంకటేశం యాదవ్, వంగూరి నారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత బ్లడ్ క్యాంప్ ఏర్పాటు హర్షణీయం

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్**

*సూర్యాపేట, జనవరి 29, ప్రభాతవార్త:*



పద్మశాలి యువజన విభాగం, లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేయడం హర్షణీయమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎపూరు బస్టాండ్ ఎస్‌బిఐ ఎదురుగా పద్మశాలి యువజన సంఘం, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత బ్లడ్ చెకప్ క్యాంప్‌కు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. పద్మశాలి యువజన సంఘం, లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం పలువురు స్థానిక ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేకర్, బీఆర్ఎస్ నాయకులు నేరెళ్ల మధుగౌడ్, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రమేష్‌చంద్ర, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఎల్లే సత్యనారాయణ, అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ సూర్యాపేట ఇంచార్జ్ గంజి రామ్‌చరణ్, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షులు ఖమంపాటి రేణుబాబు, వాసవి క్లబ్ రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బదిలీలు,ప్రమోషన్లు సజావుగా నిర్వహించాలిః తపస్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు సజావుగా నిర్వహించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా శాఖ కోరింది.ఈ మేరకు ఆదివారం జెడ్పి క్యాంపు కార్యాలయంలో ఉపాధ్యాయ బదిలీల కమిటీ చైర్మన్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌కి వినతిపత్రం అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గైడ్లైన్లకు అనుగుణంగా బదిలీలు,ప్రమోషన్ల ప్రక్రియ నిర్వహించాలని జిల్లాలో ఉన్న అన్ని ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని,ఉపాధ్యాయులు మెడికల్ ధృవపత్రాలు పొందే సమయంలోఓ మెడికల్ బోర్డులో ఇబ్బందులు ఎదురుకాకుండా ఏర్పాట్లు చేయాలని,సినియార్టీ లిస్టులను పొరపాట్లు లేకుండా ప్రకటించాలని జిల్లా విద్యాధికారి కార్యాలయంలో అప్పటికప్పుడు తలెత్తె టెక్నికల్,ఇతర సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని,ఈ కౌంటర్ నిత్యం అందుబాటులో ఉండాలని కోరారు.ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి కవి సూచనలు సలహాలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు ఆయిల్నేని నరేందర్‌రావు,జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య,ప్రధాన కార్యదర్శి బోయినిపెల్లి ప్రసాదరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్,రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ ఏలిగేటి రాజేంద్రప్రసాద్,జిల్లా కోశాధికారి గడ్డం మహిపాల్‌రెడ్డి,జిల్లా బాధ్యులు పుప్పాల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణికి సంఘీభావం

**తెలిపిన గొల్లపల్లి పద్మశాలి సంఘం**

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం పిలుపు మేరకు ఛలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణికి సంఘీభావంగా ఆదివారం గొల్లపల్లి మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జగిత్యాలకు వెళ్లి శ్రావణికి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా గొల్లపల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కస్తూరి సత్యం,పట్టణ అధ్యక్షులు అంకం భూమయ్య మాట్లాడుతూ పద్మశాలి కుల బాంధవులు మీ వెంటే ఉంటారని మీకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ యువజన సంఘం అధ్యక్షులు అంకం రవి,గణేష్,రాజు,గుండేటి మనోహర్, ఎల్లె కిరణ్,చౌటపల్లి రఘునందమ్,ఎనగందుల సాయికృష్ణ, అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ సెంటర్ ప్రారంభించాలి

*నేరేడుచర్లరూరల్ జనవరి 29 ప్రభాతవార్త*

సూర్యపేట జిల్లా నేరేడుచర్ల మండలకేంద్రంలో దయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించాలని దయాలసిస్ పేషెంట్లు నారాయణరెడ్డి, జానీ, పి.కృష్ణయ్యలు కోరుతున్నారు. ప్రజలకు సమీప దూరంలో దయాలసిస్ కేంద్రంలేకపోవడం వలన మూత్రపిండాల వ్యాధిగ్రస్తులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేరేడుచర్లలో దయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును, ముఖ్యమంత్రి కెసిఆర్‌ను, ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌ను కోరుతున్నారు.

# నాగరాజుకు జాతీయ పురస్కారం

*కోరుట్ల, ప్రభాతవార్త*



ఆకలి అన్న వారికి అన్నదానం చేస్తూ.. రక్తం అవసరమన్న వారికి రక్తదానం చేస్తూ, చేయిస్తూ... బీఆర్ఎస్ పార్టీ యూత్ కార్యదర్శిగా పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తూ, కోరుట్ల సేవాదళ్ సంస్థను స్థాపించి తనవంతు సేవలందిస్తున్న పట్టణానికి చెందిన 30సంవత్సరాల లోపు యువకుడు పుప్పాల నాగరాజు జాతీయ పురస్కారం అందుకున్నాడు. అవార్డు అందుకున్న నాగరాజు మాట్లాడుతూ తాను భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడు తానన్నారు. ఈ కార్యక్రమంలో గిన్నీస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత వంగల శాంతికృష్ణఆచార్య, ప్రపంచ ప్రఖ్యాత నృత్య కళాకారిణి డాక్టర్ వెంపటి శ్రావణి, యువ చైతన్య సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పాలోజు రాజ్‌కుమార్, కళ్లెం లక్ష్మణ్, జొన్నగోని యాదగిరిగౌడ్, సొసైటీ అధ్యక్షులు వల్లబోజు మోహన్‌రావు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల పట్టివేత

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ పట్టణం నాంపల్లిలో బహిరంగ స్థలంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి ఆరుగురిని పట్టుకున్నట్లు పట్టణ ఇన్స్‌పెక్టర్ వెంకటేష్ తెలిపారు. నాంపెల్లికి చెందిన పులి శ్రీనివాస్, తిప్పాపూర్‌కు చెందిన జవ్వాజి ప్రకాష్, ఇల్లంతకుంటకు చెందిన మామిడి సురేష్, వేములవాడ పట్టణం జాత్రాగౌండ్‌కు చెందిన దొగ్గెల యుగేందర్, కోనరావుపేటకు చెందిన యాస ప్రశాంత్, సిరిసిల్ల సంజీవయ్యనగర్‌కు చెందిన పెరుమాండ్ల ప్రవీణ్‌లను పట్టుకొని వారి వద్ద నుండి రూ.15,950 నగదు, ఆరు మొబైల్ ఫోన్లు, 5 బైక్‌లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఘనంగా మల్లన్న జాతర మహోత్సవం

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త*

మండలంలోని సంగెం గ్రామంలో మల్లన్న జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు, పసుపుతో అభిషేకాలు చేపట్టారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా వచ్చి స్వామివారికి సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ జాతరలో పాల్గొన్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు గ్రామ అధ్యక్షుడు సుదవేని భూమయ్య, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# మదారిగూడెం కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీ ఎన్నిక

*హాలియా, ప్రభాతవార్త జనవరి 28:*



అనుముల మండలం మదారిగడూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన కమిటీని శనివారం అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈసందర్భంగా గ్రామ అధ్యక్షులుగా షేక్ సర్వర్, ఉపాధ్యాక్షులుగా పోషం అంజి, రావుల శంకర్, గడ్డంవ శ్రీను, రువ్వ వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఇబ్రహీం, సంయుక్త కార్యదర్శిగా సయ్యద్‌జానీ, సహాయ కార్యదర్శిగా రావుల సైదయ్య, ప్రచార కార్యదర్శిగా రావుల సీతారాములు, కోశాధికారిగా షేక్ జాబర్, కార్యదర్శిగా మామిడి సైదయ్య, రువ్వ వెంకన్న, షేక్ రజ్జు, సీతముత్తయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా రిక్కల కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులుగా ఎండీ సలీం, షేక్ జలీల్, ఐతరాజు శేఖర్, ప్రధాన కార్యదరిశ్‌గా సయ్యద్ జానీ, సంయుక్త కార్యదర్శిగా ఎండీ సలీం, ప్రచా కార్యదర్శిగా షేక్ జానీపాషా, కోశాధికారిగా పెరిక అజయ్, కార్యదర్శులుగా రువ్వ కొండల్, సీతా రవికుమార్, అధికార ప్రతినిధిగా షేక్ యజాని, సోషల్ మీడియా అధ్యక్షులుగా ఎండి షకీల్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండారెడ్డి, రిక్కల వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ రిక్కల సుధాకర్‌రెడ్డి, పోషం శ్రీనివాస్‌గౌడ్, గౌని రాజారమేష్‌యాదవ్, మజహార్ మొయినుద్దీన్, పాంపాటి శ్రీనివాస్, నకిరేకంటి సైదులు, రిక్కల చినవెంకట్‌రెడ్డి, అజ్జు, రావుల వెంకటేశ్వర్‌గౌడ్, షేక్ గని, ఎండీ రసూల్, మునీర్, రబ్బాని, గౌస్, జాఫర్, సీతముత్తయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కుటుంబానికి అండగా నిలిచిన మన్నెం రంజిత్‌యాదవ్

*హాలియా, ప్రభాతవార్త జనవరి 28:*



అనుముల మండలం వీర్లగడ్డతండా గ్రామానికి చెందిన రమావత్ లచ్చునాయక్ ఇటీవల రివర్ నిమ్స్ అస్పత్రిలో గుండె అపరేషన్ కావడంతో బీఅర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్ 5వేల రూపాయల అర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఈసందర్భంగా అస్పత్రిలో బాధితుడిని పరామర్శించి అరోగ్య విషయాలను అడిగి తెలుసుకొని సహాయాన్ని అందజేశారు. కార్యకక్రమంలో జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం ప్రచార కార్యదర్శి బెల్లి నాగరాజుయాదవ్, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు చల్లా కోటేష్‌యాదవ్, ఎక్కలూరి వెంకట్‌రెడ్డి, దొండ శ్రీధర్‌యాదవ్, బీఅర్‌ఎస్ నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన నాయకులు కుంటిగొర్ల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

*దుబ్బతండా(మిర్యాలగూడ రూరల్), జనవరి 28 ప్రభాతవార్త*



మండలంలోని దుబ్బతండా సర్పంచ్ మాలోతు అంజమ్మ కుటుంబాన్ని శనివారం మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి పరామర్శించి బాధితులను ఓదారా ్చరు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అంజమ్మ కుమారుడు హరిబాబు అకస్మిక మరణంతో కుటుంబంలో నెలకొన్న లోటును పూడ్చలేనిదైనప్పటికీ గుండెనింబరంతో కుటుంబ బాధ్యులను మోయడంతో పాటు మృతుని భార్య మంగకు మనోధైర్యం కల్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.15వేల అర్థిక సహాయాన్ని అందజేశారు. అమె వెంట ఎంపిఓ వీరారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, ఎపిఓ పయిడిమర్రి శిరీష, ఇసి కళావతి, టిఎలు రాజేశ్వరి,అండాలు, రేణుక, పురుషోత్త ్తం, పంచాయతీ కార్యదర్శులు సుచరిత, గజ్జె ల అనిత, పాక రాజశేఖర్, శివ, టైఫిస్ట్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమా కొత్త మోడల్‌పై అవగాహన

*మిర్యాలగూడ రూరల్, జనవరి 28 ప్రభాతవార్త*



రైతు భీమా దరఖాస్తులపై మండల విస్తరణాధికారులకు స్థానిక రైతువేదికలో శనివారం అవగాహన కల్పించారు. హైద్రాబాద్ కమిషనర్ కార్యాలయ డిడిఎ శైలజ, ఎడిఎ సచిన్‌దత్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై రైతు భీమా కొత్త మోడల్‌పై అవగాహన కల్పించారు. రైతు భీమా అమలులో ఎక్కడా జాప్యం జరగకుండా, రైతు మరణించిన వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎడిఎ పోరెడ్డి నాగమణి, వ్యవసాయాధికారులు బి.కళ్యాణ్‌చక్రవర్తి, రుషింద్రమణి, స్టేఫి, విస్తరణాధికారులు అజ్మీరా సైదులు, రమేష్, ఎండి షఫీ , స్వప్నరెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జంగాల కాలనీ సమస్యను పరిష్కరించిన చింతల చంద్రారెడ్డి

*హాలియా, ప్రభాతవార్త జనవరి 28:*



హాలియా మున్సిపాలిటీ 12వ వార్డులోని జంగాల కాలనీలో అంతర్గతంగా ఉన్న కాలనీ రోడ్డు గత 4 సంవత్సరాల నుంచి భూమి కొనుగెఓలు పంచాయతీ ఉండడంతో కౌన్సిలర్, మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి శనివారం పరిష్కరించారు. ఈసందర్భంగా కాలనీకి వెళ్లి జంగాల కాలనీ పెద్దమనిషి అయిన కడమంచి పెద్ద హనుమంతు అధ్వర్యంలో మిగితా కాలనీ వాసుల సమక్షంలో భూమి గల రైతు డొక్కా నర్సింహా ని పిలిపించి నష్టపరిహారం పూర్తిగా అందే విధంగా మాట్లాడి సమస్యను పరిష్కరించి తనవంతుగా 10వేల రూపాయల అర్థిక సహాయాన్ని అందించి కాలనీ వాసులు ఇబ్బంది పడకుండా మళ్లీ ఖబాటను పూర్తిగా కాలనీ వాసులకు చెందేటట్లు మాట్లాడి సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో కడమంచి పెద్ద హనుమంతు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కడమంచి శ్రీనివాస్, సాతిని వసంతకుమార్, కొండపల్లి సైదులు డొక్కా నర్సింహా, వానరాశి నర్సింహా, కొండపల్లి ఎల్లయ్య, అలేటి పరమేష్, వానరాశి క్రాంతి, కోటేష్, డొక్కా యాదయ్య, కొండపల్లి వెంకటయ్య, ఊబి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో విద్యుత్ కార్మికుడు మృతి

*మిర్యాలగూడ క్రైం,జనవరి 28 ప్రభాతవార్త*



విద్యుత్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో విద్యుత్‌షాక్‌కు గురై కాంట్రాక్టు కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలరోని వెంకటాద్రిపాలెం గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది. ఎఈ కిషన్‌లాల్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో కొత్తగా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్‌బంక్‌కు విద్యుత్ లైన్ అమర్చే పనులను మిర్యాలగూడ పట్టణానికి చెందిన శ్రీనివాస్ అనే కాంట్రాక్టర్ పనులు దక్కించుకున్నాడు. కాంట్రాక్ట ్టర్ వద్ద భద్రాది కొత్తగూడెం జిల్లా జగన్నాధపురం మండలం గంగాపురం గ్రామానికి చెందిన గౌరాజు కృష్ణ, వీరస్వాములు విద్యుత్ లైన్ లాగే పనులు చేస్తున్నారు. విద్యుత్ పనులు చేసే సమయంలో ఎల్‌సి తీసుకునప్పటికి నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి ్తని కాపలగా ఉంచాలి. ఎవరూ లేకపోవడంతో విద్యుత్ ఉద్యోగులు విద్యుత్ సరఫరా చేశారు. భోజ్య, కృష్ణ, వీరస్వాములు షాక్‌కు గురై స్తంభం పై నుండి కిందపడ్డారు. ఈ ఘటనలో బోజ్య అక్కడికక్కడే మృతి చెందగా మరో కార్మికుడు కృష్ణ గాయాలపాలయ్యాడు. మృతి చెందిన బోజ ్యకు భార్య, ఒక కుమారై ్తలున్నారు.

## బిసి విద్యార్థుల సంక్షేమం కోసం..

### రాష్ట బడ్జెట్‌లో 20వేల కోట్లు కేటాయించాలి:

### రాజ్యసభ సభ్యులు అర్.కృష్ణయ్య

*మిర్యాలగూడ అర్బన్, జనవరి 28 ప్రభాతవార్త*



బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వరి ్కంగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్ అధ ్వర్యంలో రూపొందించిన బిసి విద్యార్థి సంఘం 2023 క్యాలెండర్‌ను శనివారం హైద్రాబాద్‌లోని బిసి భవనంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు అర్.కృష్ణయ్య అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్యాలెండర్ ముద్రించడం అభినందనీయమని, బిసి విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర బడె ్జట్‌లో 20వేల కోట్లు కేటాయించాలని కోరారు. మూడేళ్లుగా బకాయిలు ఉన్న రూ.3500 కోట్ల స్కాలర్‌షిఫ్‌లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసినట్లు బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ జీడయ్యయాదవ్ మిర్యాలగూడలో తెలిపారు. ఇంటర్ విద్యార్థుల స్కాలర్‌షిప్ రూ.5వేల నుండి 20 వేలకు పెంచాలని, కోరారు. 300 బిసి గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం నాయకులు రాందేవ్, కొనసాని సోమయ్యయాదవ్, సైదరాజు, రంగానాయక్, రామకృష్ణ, వెంకటేశ్వర్లుగౌడ్, శ్రీనివాస్, రామరాజు, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, కుంటిగొర్ల నాగయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వేణుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం

*మిర్యాలగూడ రూరల్, జనవరి 28 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని విజేత, సినాప్స్ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తు ్తన్న పట్ట ్టణం లోని భాగ్యనగర్‌కాలనీకి చెందిన తమ్మడబోయిన వేణుకు గౌరవ డాక్ట రేట్ ప్రధానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ తెలిపారు. శనివారం అయన స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతూ చౌదరి చరణ్‌సింగ్ విశ్వవిద్యాలయంలో డాక్టర్ అమిర్‌తోమర్ మార ్గదర్శకత ్వంలో టోమాటో మొక్కలపై రసాయన, సహాజ పురుగుమందుల ప్రభావం అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను 2018-22 సంవత్సరానికి గాను వృక్షశాస్త్రంలో డాక్టరేట్ పట్టా ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలల ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్లు మెండు వెంకట్‌రెడ్డి , సురేందర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి , హరిబాబు, మార్తి అమరేందర్‌రెడ్డి , నాగరాజు తదితరులు అయనకు అభినందనలు తెలిపారు.

# క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక ధారుఢ్యం

**-జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి**



**మంచిర్యాల, ప్రభాతవార్త:**
క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక ధారుఢ్యం కలుగుతాయని జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన 2వ వార్షిక క్రీడా దినోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక ధారుఢ్యం కలుగుతాయని, క్రీడల వల్ల అనేక ప్రయోజనలు ఉన్నాయని తెలిపారు. తన చిన్నతనంలో తాను ఖోఖో, వాలీబాల్ ఆటలు ఆడానని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు విద్యాతో పాటు క్రీడలు సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని, క్రీడలు విద్యార్థుల జీవితాలలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయని, విద్యలో రాణించడంలో ఏకాగ్రతను కలుగజేస్తాయని, శరీరంలోని అనేక రుగ్మతలను దూరం చేస్తాయని తెలిపారు. క్రీడలతో స్నేహబంధాలను పెంపొందుతాయని, ఆటలో గెలుపు, ఓటములు సహజమనే క్రీడా స్ఫూర్తిని కలిగిస్తాయని, ఓటమి, విజయాన్ని నియంత్రించే మనోబలాన్ని అందిస్తాయని, క్రీడలతో విద్యార్థులలో బాధ్యతలు, గౌరవం, క్రమశిక్షణ అలవడుతాయని తెలిపారు.

# వాహనాల ప్రభుత్వ స్వాధీనంపై ఆక్షేపణలు తెలియజేయండి

**-చెన్నూర్ అటవీ డివిజనల్ అధికారి ఎస్.రమేష్**

**మంచిర్యాల, ప్రభాతవార్త:**
జిల్లాలోని చెన్నూర్ అటవీ డివిజన్లో అక్రమంగా కలప రవాణ చేయుచున్నందున అటవీ శాఖ అధికారులు స్వాధీనపర్చుకొని అటవీ చట్టం క్రింద కేసు నమోదు చేయబడి ప్రభుత్వానికి శాశ్వతముగా స్వాధీనపర్చుకోవాలనే ప్రతిపాదనకు సంబందించిన ఏమైనా ఆక్షేపణలు ఉంటే 15 రోజులలోగా తెలియజేయవచ్చని చెన్నూర్ అటవీ డివిజనల్ అధికారి ఎస్.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాహనాలపై తెలంగాణ అటవీ చట్టం 1967 సెక్షన్ 44 క్రింద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ అటవీ క్షేత్ర పరిధిలో ఐచర్ వ్యాన్ నం.ఎపి28టి 5614, మహీంద్ర జీప్, టాటా సుమో నం.ఎపి 25ఎఫ్ 8079, కోటపల్లి క్షేత్ర పరిధిలో టాటా సుమో నం.ఎపి 09టి.వి 0148, టాటా 207 నం.టి.ఎస్. 13 యు.బి.1958, ఆటో నం.ఎపి 01 డబ్ల్యు 4748, మహీంద్ర జీప్ డి.ఐ, టాటా ఇండియా ఈ.వి.2. నీల్వాయి క్షేత్ర పరిధిలో బొలేరో నం.ఎపి 11 వై 0388 వాహనాలను రాష్ట్ర ప్రభుత్వానికి శాశ్వతముగా స్వాధీనపర్చుకోవాలనే ప్రతిపాదనకు సంబంధించి ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో 15 రోజులలోగా తెలియపర్చుకోవచ్చని, గడువులోగా ఆక్షేపణలు అందని వాహనములను ప్రభుత్వానికి శాశ్వతముగా స్వాధీనం చేయడం జరుగుతుందని తెలిపారు.

# శ్రీ భావనాఋషి, శ్రీ భద్రావతి అమ్మవారి కళ్యాణోత్సవం

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఓల్డ్ కాలనీలోని శ్రీ ఉమా మహేశ్వర మార్కండేయ ఆలయంలో మహారాజశ్రీ మార్క ండేయ పురు షోత్తముల యజ్ఞపుత్రులు వస్త్ర సృష్టికర్త శ్రీశ్రీశ్రీ భావన ఋషి మహా ముని -మహా రాజశ్రీ దేవ దేహత్తమ సూర్య నారా యణ శర్మ పుత్రి కయగు అఖండ సౌభాగ్యమును సగే భద్రావతి దేవి కళ్యాణ మహో త్సవ మును ఆలయ అర్చకులు పరికిపండ్ల కరుణాకర్ అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్‌కుమార్ తెలిపారు. స్వామి వారికి ప్రత్యేక అభిషేకం చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలీ సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు గడదాసు నారాయణ, ఉపాధ్యాక్షులు నల్ల కృష్ణ, పుట్ట దత్తాత్రి, గౌరవ సలహాదారులు గడదాసు శంకరయ్య, బంక వీరయ్య, సంయుక్త కార్యదర్శులు ఎక్కలదేవి వెంకటరాములు, ప్రచార కార్యదర్శి వేముల వెంకటేష్, వార్డు ఇంచార్జిలు కొంగ వెంకటేశం, కొడం శ్రీనివాస్, చిందం అశోక్, బూర కుమార్, తన్నీరు కన్నయ్య, చిమ్మని దశరథం, వేముల మన్మంతు, వేముల వెంకటేష్, వేముల శారద, కొండ శోభారాణి, దాసరి నాగమణి, సామల జ్యోతి, భోగ విజయలక్ష్మి, పద్మశాలీ కుల బాంధవులు పాల్గొన్నారు.

# ధ్యానం ద్వారానే మనిషి పరిర్ణత

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ధ్యానం ద్వారానే మనిషి పరిపూర్ణత చెందుతారని సీనియర్ పిరమిడ్ మాస్టర్ ఎన్ సునీత వెంకట్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ పూలాజీ బాబా ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో ఆత్మ జ్ఞాన తత్స ంగం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈకార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా సీనియర్ పిరమిడ్ మాస్టర్ సునీత, ఎంపీడీఓ రమాకాంత్ ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. అతిథులు మాట్లాడుతూ ధ్యానం ద్వారానే మనిషి తన జ్ఞానాన్ని పొంది తన జీవితాన్నిపరిపూర్ణ జీవితం చేసుకోవడం అలాగే ఈజీవితంలో ఆరోగ్యంగా ఆనందంగా జీవిస్తూ ఈ జీవితంలోని సత్యాన్ని తెలుసుకొని సత్యమార్గాన్ని అనురించడం, అలాగే ప్రతి జీవిని ప్రేమగా చూస్తూ జీవ హింసకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సురేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్, సునీతరెడ్డి, ఇంద్రమ్మ, రాధమ్మ, మీనాక్షి, ప్రేమేందర్, కేశవ్, సుదర్శన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీకి ఆధార్ లింక్ తప్పనిసరి

**-జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య**

**దంతాలపల్లి, జనవరి 28, ప్రభాతవార్త**
జాతీయ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసే కూలీలకు నగదు రావాలంటే ఆధార్ లింక్ తప్పనిసరి అని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉపాధి హామీ పథకం మండల కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి కూలీకి సంబంధించిన ఆధార్ కార్డును ఉపాధీ హామీ పనులకు ఆన్‌లైన్‌లో నమోదుచేసుకోవాలని, ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులలో జాప్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. ఆయన వెంట ఏపీవో రామకృష్ణ, సిసిలు ప్రవీణ్, ఉపేందర్, వెంకన్న, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించాలి

**-ఎమ్మెల్యే రెడ్యానాయక్**

## అంగన్‌వాడీ సూఫర్‌వైజర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం

**నెల్లికుదురు, జనవరి 28,ప్రభాతవార్త**



ఉద్యోగులు తమతమ విదులను బాధ్యతగా గుర్తించి లక్ష్యంతో పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి టేకుల సుశీల అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై వివిద శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆరోగ్యశాఖ, అంగన్‌వాడీ సూఫర్‌వైజర్లు అందచేసిన సమాచారం సక్రమంగా లేకపోవడంతో ఎమ్మెల్యే అంగన్‌వాడీ సూఫర్‌వైజర్లపై ఆగ్రహం వ్యక్తం చేసి, ఇప్పటికైనా పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మెర్గు శంకర్ మాట్లాడుతూ....ఇసుక కొరకు ముంగిమడుగు చెక్‌డ్యాం గేట్లు ఎత్తివేసి నీరు కిందికి వదులుతున్నారని, కొమ్ములవంచ ఆనకట్టు గేట్లను మరమత్తు చేసి, వృధాగా పోతున్న నీరును ఆపేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే రబీ సీజన్లో పంటలు ఎండిపోయ్యే ప్రమాధం ఉందని, చెక్‌డ్యాం గేట్లను వెంటనే మరమత్తు చేయాలని, చెక్‌డ్యాం వద్ద నిఘా ఉంచాలని నీటి పారుదల అధికారి రాజ్‌కుమార్, తహశీల్దార్ వివేక్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ పింకేష్‌కుమార్, ఎంపిడిఓ సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపిపి దేవేందర్ నాయక్, పిఏసిఎస్ చైర్మెన్ సంపెట రాము, అర్‌ఎస్‌ఎస్ మండల కోఆర్డీనేటర్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్,ఎంపిటీసి ఫోరంల మండల అధ్యక్షులు మేరుగు శంకర్, గుగులోతు రవి, వివిద శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుణికి రూ.50వేలతో చేయూత

**నెల్లికుదురు, జనవరి 28, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి డొనికెన రమేష్ దంపతుల కూమార్తె డొనికెన జిహ్నవి షూటింగ్‌బాల్ గెమ్‌లో ఇంటర్నేషనల్‌కు ఎంపికైయ్యింది. నిరుపేద కుటుంబానికి చెందిన డొనికెన జిహ్నవి ఇంటర్నేషనల్ షూటింగ్‌బాల్ గెమ్‌లో పాల్గొనడానికి వెళ్ళెస్థితిలో లేక ఇబ్బందులు పడ్తుండటంతో విషయం తెలుసుకున్న స్మైలీ హెల్పింగ్ హాండ్సు పౌండేషన్ పౌండర్ కొరుకొప్పుల మహేష్ జిహ్నవిని శాలువతో సన్మానించి ఆర్దికంగా ఆదుకొవడానికి ముందుకొచ్చి రూ.50వేలను మహేష్ తండ్రి కొరుకొప్పుల రామానుజం, స్థానిక ఎస్సై పత్తిపాక జితేందర్,స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి చేతుల మీదుగా స్దానిక విశ్రాంతి భవనంలో శనివారం అందచేసి అర్దికంగా ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,పరుపాటి వెంకట్‌రెడ్డి, రామచంద్రు, గండి వెంకన్న, క్రాంతి,ఎడ్ల మహేష్, పెరుమాండ్ల జగన్, ఇమ్రాన్ ఖాన్,సూదగాని రమేష్, దేశగాని రమేష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

**మునగాల, జనవరి 28 ప్రభాతవార్త**
మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన వికారాబాద్ జిల్లా ఎస్పీ నందా ్యల కోటిరెడ్డి తండ్రి హనుమారెడ్డి ఇటీవల మృతి చెందడడంతో శనివారం కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి వారి నివాసానికి వెళ్లి ఎస్పీ కోటిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా హనుమారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# చర్లగూడ ప్రాజెక్టుకు అంశాలస్వామి పేరు పెట్టాలి

మర్రిగూడ, జనవరి 29 (ప్రభాతవార్త)

ఫ్లోరోసిస్ సమస్యపై నిరంతరం పోరాటం సాగించిన అంశాలస్వామి స్మారకార్థం మండలంలోని శివన్నగూడెం(చర్లగూడ) ప్రాజెక్టుకు అంశాలస్వామి పేరు పెట్టాలని ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి అధ్యక్షుడు కంచుకట్ల సుభాష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంశాలస్వామి పేరు చెప్పగానే ఫ్లోరోసిస్ సమస్య గుర్తుకు వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడానికి ఫ్లోరోసిస్ సమస్య ప్రధానమైనదన్నారు. చర్లగూడ ప్రాజెక్టు సాధన గురించి అంశాల స్వామి ఎనలేని కృషి చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత నాటి ఉద్యమ నాయకుడు, నేటి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాజెక్టు శంఖుస్థాపన కార్యక్రమం రోజు కూడా అంశాలస్వామి పాల్గొన్నారన్నారు. ఫ్లోరోసిస్ సమస్యను మరోసారి ప్రపంచానికి తెలియజేయడానికి అంశాలస్వామి వారణాసిలో



ఎంపిగా పోటీ చేశారని గుర్తు చేశారు. నల్లగొండ జిల్లాకు రక్షిత మంచినీళ్ల ఇవ్వాలని, వికలాంగులకు రూ. 5 - 10 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేసేవారని ఫ్లోరోసిస్ వికలాంగుల కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ఎప్పుడూ మాట్లాడుతుండేవాడన్నారు. నల్లగొండ జిల్లాకు మిషన్ భగీరథ నీళ్ల అందే విధంగా చర్లగూడ ప్రాజెక్టు సాధనలో ఆయన కీలకపాత్ర పోషించావాడన్నారు. ఫ్లోరైడ్ విముక్తికై అలుపెరగని పోరాటం చేసిన అంశాలస్వామి ఆత్మ క్షోభించకుండా ఉండాలంటే సీఎం కెసిఆర్ చర్లగూడ ప్రాజెక్టుకు అంశాలస్వామి పేరు పెట్టాలని న్నారు. అంశాలస్వామి అకాల మరణం యావత్ జిల్లా ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఆయన మరణం జిల్లా ఫ్లోరోసిస్ వ్యాధికి గురైన బాధితులకు తీరని లోటన్నారు. ఫ్లోరోసిస్ సమస్యపై సుదీర్ఘ పోరాటంలో భాగంగా రాజకీయ మహానేతలు వాజ్‌పేయి. పీవీ నర్సింహారావు, ఐకె గుజ్రాల్, దేవెగౌడ, చంద్రశేఖర్, ఎల్‌కె అద్వానీ, సుష్మాస్వరాజ్, బండారు దత్తాత్రేయ, చంద్రబాబునాయుడు, రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, గవర్నర్లు కెఎల్ నర్సింహ, రాష్ట్రపతి అబ్దుల్ కలాంలను కలిసి ఫ్లోరైడ్ సమస్య తీవ్రతను వారికి స్వామి తెలియజేశాడన్నారు.

# అధ్వాన్న రోడ్డుతో ఎన్నాళ్లీ అవస్థలు

నడిగూడెం, జనవరి 29 (ప్రభాతవార్త)

మండలంలోని నారాయణపురం గ్రామ క్రాస్‌రోడ్డు నుండి కిలోమీటర్ దూరం ఆర్అండ్‌బి రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. గుంతలు పడి కంకరతేలి జనం రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అధ్వాన్న రోడ్డుతో ఎన్నాళ్లీ ఈ అవస్థలు పడాలని వాపోతున్నారు. బీటీ రోడ్డు నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలుమార్లు ఆందోళనలు చేపట్టినప్పటికీ అధికారులు స్పందించడం లేదు. గత నాలుగైదేళ్లుగా ప్రయాణీకుల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. వల్లాపురం నుండి చెన్నకేశవాపురం వరకు బిటి రోడ్డు నిర్మించి నారాయణపురం గ్రామంలో



కిలోమీటర్ దూరం రోడ్డు నిర్మాణం వదిలేశారు. కారణాలను అధికారులు దాటవేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. నిత్యం ఈ రహదారి గుండా మండలంలోని వివిధ గ్రామాలకు అదే విధంగా ఖమ్మం జిల్లాలోని పలు గ్రామాలకు ప్రజలు ప్రయాణిస్తుంటారు. అధ్వాన్నంగా ఉండడంతో అవస్థలు తప్పడం లేదు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. తెలియని వారు గుంతల్లో గుద్దుకుని కిందపడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. వెంటనే అధికారులు స్పందించి మిగిలిపోయిన కిలోమీటర్ దూరం బిటి రోడ్డు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

# కోదాడ పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

కోదాడ రూరల్, జనవరి 29 (ప్రభాతవార్త)

కోదాడ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 18వ వార్డులో రూ. 18 లక్షలు, 6వ వార్డులో రూ. 16.50 లక్షలు, 19వ వార్డులో రూ. 19.05 లక్షలు, 26వ వార్డులో రూ. 13 లక్షలు, 27వ వార్డులో రూ. 13 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజి పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయల వ్యయంతో కోదాడలో సీసీ రోడ్లు, డ్రైనేజిలు నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయన్నారు. స ంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. పట్టణంలో మౌళిక వసతులను కల్పించడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించాలనే దృఢసంకల్పంతో పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కోదాడ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీల జాబితాలో చేర్చేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు. ఈ




కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, చందు నాగేశ్వరరావు, కల్లూరి పద్మజ, కందుల చంద్రశేఖర్, కోట మధుసూదన్, అపర్ణ వెంకట్, ఫాతిమా ఖాజా, మైసా రమేష్, చందర్‌రావు, బెజవాడ శిరీష శ్రవణ్, కందుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

హుజూర్‌నగర్ జనవరి 29 (ప్రభాతవార్త)

మహిళల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక పథకాలు అమలు చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హుజూర్‌నగర్ పురపాలకసంఘం మెప్మాలో పని చేస్తున్న ఆర్పీలు ఎమ్మెల్యే సైదిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యలను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి చొరవ చూపాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ సంఘాలకు రూ.10 లక్షలు వడ్డీలేని రుణం ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అన్నారు. పట్టణంలోమహిళ సంఘాల సంక్షేమానికి విశేష సేవలు అందిస్తున్న ఆర్పీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆర్పీలు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, ఆర్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతర కృషి : ఎమ్మెల్యే కూసుకుంట్ల

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 29 (ప్రభాతవార్త)



జ(గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండలం లోని లచ్చమ్మ గూడెం, చిల్లాపురం, వావిళ్లపల్లి, జనగాం, కొత్త గూడెం గ్రామాల్లో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆయన శ్రీకారం చుట్టారు. లచ్చమ్మ గూడెంలో రూ.75 లక్షలు, చిల్లాపురంలో రూ.55 లక్షలు, వావిళ్ల పల్లిలో రూ.50 లక్షలు, జనగాంలో రూ.60 లక్షలు, కొత్తగూడెంలో రూ.60 లక్షల నిధులతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, సిసి రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామాల్లో మౌళిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రధాన్యత క్రమంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

మోత్కూరు, (ప్రభాతవార్త :




మునుగోడు ఎన్నికల్లో చేనేత కార్మికులకు ఋణమాఫీ చేసిన విధంగా ఎన్నికల అనంతరం రాష్ట్రంలోని చేనేత కార్మికుల వ్యక్తి గత ఋణాలు మాఫీ చేస్తామని నూలుపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని నాలుగు కేజీల నుండి 6 కేజీలకు పెంచడమే కాక సబ్సిడీ జమ అయ్యే విధంగా చూస్తామని చేనేత మంత్రి కేటిఆర్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. పాలడుగు గ్రామంలో చేనేత కార్మికుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వం నూలు, రంగులు, రసాయనాలు, నేసిన బట్టలపై కూడా జీఎస్టీ పేరుతో పన్నులు వసూలు చేసి చేనేత రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం చేనేతకు చేయూత, చేనేత మిత్ర, చేనేత భీమా లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నప్పటికి అవి సక్రమంగా అందడం లేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు చింతకింది సోమరాజు, జల్లా గణేష్, జల్లా వెంకటయ్య, చింతకింది లక్ష్మి, జల్లా శాంతమ్మ, వడ్డెపల్లి లక్ష్మణ్, జల్లా పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్‌లో పుస్తకాలు పంపిణీ

రాజాపేట (ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వస్తున్న ఓపెన్ స్కూల్ తరగతులలో ఆదివారం పాఠ్య పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు గాయం బాల్‌రెడ్డి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఓపెన్ స్కూల్లో మంచి భవిష్యత్తు ఉందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎ.ఆంజనేయులు, ఓపెన్ స్కూల్ ట్యూటర్లు బింగి భాస్కర్, కె.సత్యనారాయణ, కీసరి రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.